కర్నూలు | నంద్యాల
వార్త
3 ఆగస్టు, 2024 శనివారం పేజీలు 4

## పించన్ మొత్తంతో పరార్ అయిన..
# ఉద్యోగి సస్పెన్షన్, అరెస్టు

**- జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**

**నంద్యాల, ఆగష్టు 2, ప్రభాతవార్త ప్రతినిధిః** పింఛన్ సొమ్ముతో పరార్ అయిన వెంగలం పల్లి సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ పవన్ కుమార్‌ను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టరు జి రాజకుమారి శుక్రవారం తెలిపారు. ప్యాపిలి మండలం వెంగలంపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ పథకం కింద 50 మంది పెన్షన్ దారులకు పంపిణీచేయాల్సిన మొత్తం రూ.2,23,500లతో పరార్ అయిన సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ పవన్ కుమార్‌ను సస్పెండ్ చేయడంతో పాటు అరెస్టు చేసినట్లు ఆమె తెలిపారు. సంబంధిత మొత్తాన్ని తల్లిదండ్రులను పిలిపించి వసూలు చేయడం జరిగిందన్నారు. ఈఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్ఆర్ఐ నమోదు చేయడంతో పాటు రిమాండ్‌కు పంపడం జరిగిందనా న్నరు. ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి బాధ్యతారహితంగా ప్రవర్తించడం సమంజసం కాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు ఏవరైనా పాల్పడితే తీవ్ర కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టరు పేర్కొన్నారు.



## ఓకే కుటుంబంలో నలుగురిని..
# పెకిలించిన మట్టిమిద్దె..!

**: నిద్రలోనే నలుగురు సమాధి : ఏ కాకిగా మిగిలిన మరొక బాలిక ప్రసన్న**



**నంద్యాల, అగస్టు 2,ప్రభాతవార్త ప్రతినిధి**

చాగలమర్రి మండలంలోని చిన్నవంగలి గ్రామంలో శేఖరరెడ్డి(45) బార్య దస్తగిరిమ్మ(38) కూతుర్లు పవిత్ర(16) గురులక్ష్మి(10)మరో అమ్మాయిఉండగా మొత్తం ఐదుగురు కుటుంబ సభ్యులతో జీవిస్తు న్నారు. ఇందులో ఒక బాలిక మాత్రము ప్రొద్దు టూరులో చదవుతుంది. ఇలాంటి తరుణంలో గురు వారము రాత్రి బోజనము చేసి ఇద్దరు కుమార్తెలు, బార్య భర్తలు నిద్రించారు. అయితే రాత్రి విది వక్రీకరించి మృత్యువు అ కుటుంబానికి మిద్దె పై కప్పు రూపములో పెకిలించింది,మట్టి మిద్దె కావడముతో మొత్తం పై కప్పుము విరిగి వారిమీద పడటము జరిగింది.దీనితో నలుగురుమట్టి కింద పడి పోయారు.తెల్లవారిన పిదపచుట్టుపక్కల వారు చూసి లబోదిబో అన్నారు. దీనితో గ్రామస్తులంతా కలిపి శిథిలాలను తొలగించి శవాలుగా మారిన నలుగురి బయటకు తీశారు అయితే అ కుటుంబంలో మిగిలింది ఒక్క అమ్మాయి మాత్రము నేడు అ బాలిక ఒంటరిగా మిగిలి తల్లిదండ్రులు, సోదరిమనుల కోసం విలపిస్తున్న తీరు అక్కడకు చేరిన వారిని కంట తడి పెట్టిస్తుంది.పోలీసులు కేసు నమోదు చేసుకుని శవపంచానామా చేయించారు.





# రాయలసీమలోని ప్రతి ఎకరాకు.. సాగునీరు

**- శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి**

**వెలుగోడు, ఆగష్టు 2, ప్రభాతవార్తః**

రాయలసీమలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి చెన్నై ప్రధాన కాల్వ గేట్లను ఎత్తి 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. విబిఆర్ జలాశయం వద్ద కృష్ణాజలాలకు జలహారతి అందించి గేట్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాయలసీమలోని సాగు, తాగునీటి ప్రాజెక్టు నిర్వహణ కోసం కేవలం రూ.2 కోట్లు మాత్రమే కేటాయించారని ఆరోపించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 12 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. వెలుగోడు జలాశయాన్ని పూర్తిసామర్థ్యంతో నింపి దిగువ వున్న ప్రాజెక్టులను వరద జలాలతో నింపుతామన్నారు. వైసీపీ దుర్మార్గ పాలనతో రాష్ట్రం చిన్నాభిన్నమయిందని తెలిపారు. వైసీపీ నాయకులు రాష్ట్రాన్ని పూర్తిగా దోచుకున్నారని పేర్కొన్నారు. అవగాహన లేకుండా వైసీపీ నాయకులు వెలుగోడు జలాశయంలో నీటిని వృధాగా ఖాళీ చేసి రైతులు పంటలు పండించుకోకుండా చేశారన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో జలాశయంలో 3 టిఎంసిల నీరు ఉన్నా రైతులు ఆనందంగా రెండవ పంటను పండించుకున్నారని తెలిపారు. అనంతరం తెలుగుగంగ అధికారులతో జలాశయానికి వచ్చే ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో గురించి అడిగి తెలుసుకున్నారు. జలాశయంలోకి 15,500 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా 1 ఆర్, 1 ఎల్, నంద్యాల పట్టణానికి తాగునీటి అవసరాల నిమిత్తం 70 క్యూసెక్కులు, చెన్నై ప్రధాన కాల్వకు 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు వివరించారు. జలాశయం పూర్తి సామర్థ్యం 16.9 టిఎంసిలు కాగ ప్రస్తుతం జలాశయంలో 7.3 టిఎంసిల నీరు నిల్వ ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు అన్నారపు శేషిరెడ్డి, మజీ సర్పంచ్ అబ్దుల్ కలాం,హామిద్ అంజా, డాక్టర్ జాకీర్ వుశేన్, మండ్ల శంకర్‌రెడ్డి, రామనాయుడు, ఎ కృష్ణుడు, సూర్యనారాయణ, రసూల్, ఇదాయత్, కలిలుల్లా ఖాన్, నజీర్, అయుబ్, శ్రీరాం, వీరభద్రుడు, సుధాకర్‌రెడ్డి, తెలుగుగంగ ఈఈ వెంకటేశ్వర్లు, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.





## మశీదుపురం మెట్ట వద్ద.. దారుణ హత్య..!

**నంద్యాల, అగస్టు 2,ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల జిల్లా మశీదుపురము మెట్ట వద్ద శుక్రవారము మద్యహ్నాము దారుణ హత్య జరిగింది.వివరాలోకి వెళ్లితే నంద్యాలకు చెందిన వెంకట సాయి(కవ్వా) అనే రౌడీ షీటరును మశీదుపురం మెట్ట వద్ద ఉన్న వెంచరులో హత్య చేశారు..ఇతను పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్నా డు 2022లో నంద్యాలలో జరిగిన కానిస్టేబుల్ సురేంద్ర హత్య కేసులో ఎ1 ముద్దాయిగా ఉన్నాడు, అలాగే భూమా అఖిలప్రియ బాడీ గార్డు నిఖిల హత్యయత్నము కేసులో కూడా ముద్దాయిఉన్న కవ్వా ఉన్నట్లు పోలీసులు అంటున్నారు.అందులో బాగంగా శుక్రవారము మద్యహ్నాము మశీదుపురం మెట్ట వద్ద కవ్వాను గుర్తు తెలియని వ్యక్తులు అతి దారుణంగా నరికి హత్య చేశారు. ఈహత్యకు పాత గొడవలే కారణమని పోలీసులు అంటునా న్నరు.సంఘటనా స్థలాని న్ జిల్లా యస్‌పి అదిరాజ్‌సింగ్‌రాణా సందర్శించారు.క్లుటీంతో కూపీ లాగుతున్నారు.





## తల్లిపాల ప్రాముఖ్యతపై
# అవగాహన కల్పించండి

**- జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**



**నంద్యాల, ఆగష్టు 2, ప్రభాతవార్త ప్రతినిధిః** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భాన్ని పురష్కరించుకొని తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని వైద్యసిబ్బందిని జిల్లా కలెక్టరు జి రాజకుమారి అదేశించారు. శుక్రవారం కలెక్టరు చాంబర్‌లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జాయింట్ కలెక్టరు విష్ణు చరణ్, డిఆర్వో ఏ పద్మజ, ఇంచార్జి డిఎంఅండ్ హెచ్‌ఓ డా.శారదాబాయిలతో కలిసి తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ను అవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు జి రాజకుమారి మాటాడుతూ ప్రతి తల్లి బిడ్డకు జన్మనిచ్చిన గంటలోపు ముర్రుపాలు తాగించాలని దీంతో బిడ్డకు వ్యాధి నిరోధకశక్తి పెరిగి ఎలాంటి వా య్యధులు సంబవించకుండా ఉంటాయన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను ప్రతి తల్లికి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని వైద్యసిబ్బందిని అదేశించారు. తల్లిపాలల్లో ముఖ్యమైన పోషకాలు లభిస్తాయని బిడ్డను అనేక రోగాల నుండి సురక్షితంగా ఉంచుతాయని ఆమె తెలిపారు. తల్లిపాలు ఇవ ్వడం వల్ల తల్లిబిడ్డల మధ్య బంధాన్ని పెంపొందిస్తాయన్నారు. 6 నెలలు పైబడిన శిశువులకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారం అందించాలన్నారు. నవజాత శిశువు మానసిక ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో తోడ్పడతాయన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసే ఆరోగ్యకార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఎఎన్‌ఎంలు హెల్త్ సూపర్‌వైజర్లు అంగన్‌వాడీ సిబ్బంది తదితర క్షేత్రస్థాయి సిబ్బంది తల్లిపాల ప్రాముఖ్యతను ప్రసవించిన తల్లులకు అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. ఇంచార్జి డిఎంహెచ్‌ఓ డా.శారదాబాయి మాట్లాడుతూ మొదటి అరునెలలు తల్లిపాలు మాత్రమే శిశువుకు సంపూర్ణ ఆహారం అన్నారు. తల్లిపాలు ఇచ్చే వారిలో రొమ్ము, గర్భాశయం, అండాశయ క్యాన్సర్ ప్రమాదం తక్కువగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ప్రసన్నలక్ష్మి, డాక్టర్లు శ్రీజ, తేజేశ్వని, శ్రీదేవి, డెమో రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్న హుండి ఆదాయం రూ.3.31కోట్లు

**శ్రీశైలంప్రాజేక్టు, ఆగస్టు02,ప్రభాతవార్త :**

శ్రీశైలక్షేత్రంలో శుక్రవారం నాడు జరిగిన మల్లన్న హుండి లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.3,31,70,665/-రూపాయల నగదు రాబడిగా లభించింది.కాగా ఆలయ హుండీల ఆదాయాన్ని భక్తులు గత 29రోజులలో సమర్పించడం జరిగింది.అదే విధంగా ఈ హుండిలో 127గ్రాముల బంగారు,4కజిల 400గ్రాముల వెండి లబించాయి.అదే విధంగా489-యుఎస్‌ఏ డాలర్లు,4445యు.ఏ.ఈ దిర్హామ్ స్.5,00,000-వియత్నాం డాంగ్స్,90-ధాయిలాండ్స భట్స్,108-కత్తార్ రియాల్స్,1-మలేషియా రింగిట్స్,15-సౌదిఆరేబియా రియాల్స్,20-ఇంగ్లాండు పౌండ్స్,2-సింగపూర్ డాలర్లు,2-సింగపూర్ డాలర్లు,5-యురోలు,మొదలైన విదేశీ కరెన్సి కూడా ఈ హుండిల లెక్కింపులో లబించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కి ంపును చెపట్టడం జరిగింది.ఈ కార్య క్రమంలో ఈఓ డి.పెద్దిరాజు,అన్ని విభాగాల అదికారులు,సిబ్బంది మరియు శివసేవకులు పాల్గొన్నారు.



## లక్షాలాధి క్యూసేక్కుల వరద నీటితో..
# కధం తోక్కుతున్న గంగమ్మ

**: 10 గేట్లతో కొనాసాగుతున్న నీటి విడుదల : 20 అడుగుల ఎత్తుకు పెంచిన క్రస్ట్‌గేట్లు**

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు02,ప్రభాతవార్త**

లక్ష్యాలాది క్యూసెక్కుల నీటితో శ్రీశైలం జలాశయం వద్ద గంగమ్మ కథం తోక్కుతుంది. వరద ఉధృతి మరింత పెరిగి శ్రీశైలం డ్యాంకు రమారమి నాలుగున్నర లక్షలకు పైగా ఇన్‌ఫ్లో వరద ప్రవాహం వచ్చిచేరుతుంది.వచ్చిచేరుతున్న వరద నీటిపోటును జలశయం ఇంజనీర్లు అప్రమత్తం అయి ఒకోక్క క్రస్ట్‌గేటు 20 అడుగుల ఎత్తు మేరకు పెంచి దిగువ సాగర్‌కు క్రస్ట్‌గేట్ల నుండి మాత్రమే 4,66,650 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.శ్రీశైలం డ్యాం వద్ద సందర్శకుల తాకిడి పెరిగింది.కృష్ణమ్మ తల్లి జలసవ్వడితో పరవళ్ల త్రోక్కుతూ ముందుకు సాగుతుంది.గంగమ్మ చిరుజల్లులతో యాత్రికులను సందడి చేస్తుంది.జలకళను సంతరించుకున్న శ్రీశైలం డ్యాం చూపరులకు కనువిందు చేస్తుంది. గంగమ్మ అందాలను చూస్తూ సందర్శకులు తమ చరవాణిలో బందించుకుంటున్నారు.ఈక్రమంలోనే శ్రీశైలం డ్యాం 10 రెడియల్ క్రస్ట్‌గేట్లను తేరచి ఒక్కొక్కటి 20 అడుగుల ఎత్తుమేరకు తేరచి స్పిల్‌వే గుండా 4,66,650 క్యూసెక్యూల నీరు,కుడిగట్టు విద్యుత్ కే ంద్రంలో ఉత్పత్తి అనంతరం 23,904 క్యూసెక్యుల నీరు,ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 37,857 క్యూసెక్యుల నీరు మొత్తం 5,28,411 క్యూసెక్యుల నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా ఎగువ పరివాహ ప్రాంతమైన జూరాల గేట్ల ద్వారా 3,03,927 క్యూస్యేక్యుల నీరు,విద్యుత్ ఉత్పత్తి గుండా 17,706 క్యూసేక్యుల నీరు,సుంకేసుల నుండి 1,67,728 క్యూసేక్యుల నీరు,మొత్తం శ్రీశైలం డ్యాంకు ఇన్‌ఫ్లోగా 4,89,361 క్యూసేక్యుల నీరు ఇన్‌ఫ్లో గా వచ్చిచేరుతుంది.కాగా శుక్రవారం సాయంత్రం 6 గంటలకు డ్యాం నీటిమట్టం 883.30 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 206.0996 టియంసిలుగా నమొదు అయింది.లక్షాలాది క్యూసేక్యుల నీరు జలశయంకు వచ్చిచేరుతుండడంతో ఇంజనీర్లు ఎప్పటికప్పుడు అంచన వేస్తున్నారు.



# గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా - ఎమ్మెల్యే కోట్ల

**- ఆర్ఎస్ రంగాపురంలో కోట్ల కుటుంబానికి ఘనస్వాగతం**
**- నూతన గ్రంథాలయ భవనానికి ఎమ్మెల్యే కోట్ల భూమిపూజ**



**బేతంచెర్ల, ఆగస్టు2, ప్రభాతవార్త:**

నియోజకవర్గంతోపాటు అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వంతో చర్చించి తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాధారణ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ కట్టబెట్టిన ఆర్ఎస్ రంగాపురం గ్రామానికి టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి ఆయన సతీమణి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, టీడీపీ యువనాయకురాలు కోట్ల చిత్రమ్మకు టీడీపీ మండల నాయకులు యల్ల నాగయ్య ఆధ్వర్యంలో గ్రామస్థులు గజమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామ నాయ కుడు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి నూతన గ్రంథాలయ భవనానికి భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సమావేశంలో నాయకులు, కార్యకర్తలు కోట్ల కుటుంబాన్ని గజమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్ఎస్ రంగాపురం ప్రజలు తన విజయానికి అన్ని రకాలుగా సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంతోపాటు పరిసర ప్రాంతాల్లో వ్యవసాయదారులకు ప్రభుత్వం అందించే పథకాలన్నింటిని వర్తింపజేసేలా కృషి చేస్తానన్నారు. అలాగే ఖనిజ సంపదకు సంబంధించిన మైనింగ్ విషయంలో ప్రభుత్వంతో చర్చించి మైనింగ్ కార్యకలాపాలను నిర్వహించుకునేలా అనుమతులు ఇప్పిస్తానన్నారు. గ్రామాల్లో రోడ్లు, మురుగు కాలువల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. అలాగే తాగునీరు విషయంలో త్వరలోనే పరిష్కారం లభిస్తుంద న్నారు. అన్ని రకాలుగా గ్రామాలను అభివృద్ధి చేస్తానని ఆయన ఉద్ఘాంటించారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర గొర్రెల పెంపకందారుల సంఘం నాయకులు నాగేశ్వరరావు యాదవ్, టీడీపీ నాయకులు బుగ్గన ప్రసన్నలక్ష్మి, పోలూరు రాఘవరెడ్డి, ఉన్నం చంద్రశేఖర్, ఉన్నం సుధాకర్, భీమేశ్వరరెడ్డి, చిన్నన్నా, న్యాయవాది భాస్కర్‌రెడ్డి, ఎరుకలిచెరువు శివ, రాఘవరెడ్డి, రంగనాయకులు, రాజశేఖర్, మురళీకృష్ణ, మోహన్ గౌడ్, రవీంద్ర నాయక్, తిరుమలేష్ చౌదరి, లక్ష్మన్న, మునీశ్వరరెడ్డి, సర్పంచ్‌లు నాగరాజు, శ్రీనివాసుల యాదవ్, కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో..
# తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**- జిల్లా కలెక్టరు రంజిత్ బాషా**



**కర్నూలు, ఆగష్టు 2, ప్రభాతవార్తః**

ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో రన్‌వే ఎక్స్టెన్షన్, విమానాలు రాత్రి సమయాల్లో ల్యాండ్ అయ్యేందుకు వీలుగా రన్‌వేలో కల్పించాల్సిన సౌకర్యాలు, కావాల్సిన నిధుల వివరాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా ఎయిర్‌పోర్టు డైరెక్టరును అదేశించారు. శుక్రవారం ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులోని ఎయిర్‌పోర్టు డైరెక్టరు చాంబర్‌లో రన్‌వే ఎక్స్టెన్షన్ నైట్ ల్యాడింగ్, ఓర్వకల్లు మెగా ఇండస్ట్రీయల్ హబ్ అంశాలపై ఎయిర్‌పోర్టు డైరెక్టరుతో ఇండస్ట్రీయల్ అధికారులతో జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు ఓర్వకల్లు ఎయిర్‌పోర్టును పరిశీలించారు. అనంతరం రన్‌వే ఎక్స్టెన్షన్ ఎక్కడ నుండి ఎంతవరకు కావాలి? ఏ లోకేషన్ కావాలి అనే వివరాలను ఎయిర్‌పోర్టు డైరెక్టరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో సమావేశం అయి ఈ అంశాలపై చర్చించారు. ఓర్వకల్లు మెగా ఇండ స్ట్రియల్ హాబ్ భూ సేకరణ అప్రోచ్‌రోడ్ల ఏర్పాట్లపై అధికారులతో కలెక్టరు చర్చించారు. ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హాబ్ అంశాలపై కలెక్టరు అధికారులతో చర్చించారు. సంబందించిన మ్యాప్‌ను కలెక్టరు క్షుణ్ణంగా పరిశీలిస్తు అందుకు సంబంధిత వివరాలు జోనల్ మేనేజరును అడిగి తెలుసుకున్నారు. ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హాబ్‌కు ప్రత్యామ్నాయ అప్రోచ్ రోడ్లు ఏర్పాట్లు, భూ సేకరణపై అధికారులతో చర్చించారు. ఓర్వకల్లు మెగా ఇండస్ట్రీయల్ హాబ్‌కు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తిచేసే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టరు అదేశించారు. సమావేశంలో ఎయిర్‌పోర్టు డైరెక్టరు విదా ్యసాగర్, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ సోమశేఖర్‌రెడ్డి, ఓర్వకల్లు తహాశీల్దార్ వెంకటరమణ, ఎంపీడిఓ మల్లేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వంగలి సంఘటన బాదాకరం
**- యంపి, ఎంఎల్ఏ**
**: మృత్యువు పెకిలించగా మిగిలిన ఆ బాలికలను అదుకుంటాం**

**నంద్యాల, ఆగస్టు 2, ప్రభాతవార్త ప్రతినిధి**

విది వక్రీకరించి మిద్దె కూలి ఒకే కుటుం బములో నలుగురు మరణించ డము చాలా బాదకరమని యంపిబైరెడ్డి శబరి,ఎంఎల్ఏ భూమా అఖిలప్రియలు అన్నారు. శుక్రవారము వారు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భ ముగా వారు మాట్లాడుతూ ఒకే కుటుంబ ములో నులుగురిని మృత్యువు పెకిలించ డము చాలా బాదాకరమని చెప్పారు. అయితే అ కుటుంబములో మిగిలి ఉన్న ప్రసన్నను అన్ని విదాలుగా అదుకుం టాయని చెప్పారు.మృతుల కుటుంబానికి ప్రభుత్వం తరుపున రూ 5లక్షలు ఎక్సగ్రేసియా ఇప్పిస్తామని చెప్పారు. అలాగే ప్రసన్ననకు యన్‌టిఅర్ ట్రస్టు తరుపున చదువు కొనసాగిస్తామని చెప్పారు.





# ప్రభుత్వ చౌకదుఖాణాల్లో అవినీతి జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు

– మండల సర్వసభ్యసమావేశం



**పగిడ్యాల, ఆగస్టు 2,ప్రభాతవార్త**
ప్రభుత్వ చౌకదుఖాణాల్లో అవినీతి జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదనీ గతంలో అధికారులు తనిఖీ చేసినారని మండల కో- ఆప్షన్ సభ్యులు అస్లాం భాషా అన్నారు. స్పందించిన డిప్యూటీ తహశీల్దార్ మురళీ తప్పని సరిగా తనిఖీ చేస్తామనీ అవినీతి జరగకుండా తగిన చర్యలుతీసుకుంటామనీ సమాధానం ఇచ్చారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి మండ్ల మల్లేశ్వరి అధ్యక్షతన మండల సర్వసభ్యసమావేశం జరిగింది.ఎంఆర్సి భవనం వెనకభాగంలో ఉన్న ప్రాథమిక పాఠశాల వద్ద మినీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాదంగా మారిందనీ తొలగించాలనీ మండల సర్వసభ్యసమావేశంలో తీర్మానం చేసినా తొలగించలేదనీ ఎంపిపి మండ్ల మల్లేశ్వరి అన్నారు. మండల విద్యాధికారి పి.సుభాన్ మాట్లాడుతూప్రాణాలు పోయేవరకు పట్టించుకోరా, లక్షల రూపాయలు వెచ్చించి విద్యార్థుల కోసం బాత్ రూములు కట్టించిదం జరిగిందనీ మినీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ అభ్యంతరంగా వుండటంవల్ల బాతురూములు నిరుపయోగంగా మారాయనీ, మా ఉద్యోగం పోయేవరకు మినీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తొలగించరా అని అసహనం వ్యక్తం చేశారు. మినీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను అక్కడి నుండి మరోక ప్రదేశానికి మార్చడానికి దాదాపు 70వేలు ఖర్చుఅవుతుందనీ, నిదులు అందగానే మార్చేస్తామనీ ట్రాన్స్కో ఎఇ క్రాంతి కుమార్ సమాధానం ఇచ్చారు.10రోజుల లోపు మినీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను తొలగించాలనీ తాను స్వయాన వచ్చి పరిశీలిస్తాననీ ఎంపిపి మండ్ల మల్లేశ్వరి అన్నారు. రూ. 12లక్షలతో 240మీటర్ల సిసి రోడ్డు నిర్మాణంచేపట్టడం జరిగిందనీ అయితే ఇంతవరకు బిల్లులు మంజూరు కాలేదనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య, పగిడ్యాల సర్పంచ్ పెరుమాల శేషన్న సభదృష్టికి తెచ్చారు. స్పందించిన ఎంపిడిఓ కవిరాజు మాట్లాడుతూ ఎంపిటిసిలు జయంతి, గోపాల్ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారని, ఎఇ ఫిర్యాదుపై విచారణ జరిపి నివేదిక అందజేసిన అనంతరం పరిశీలించి బిల్లులు మంజూరు చేయిస్తామనీ ఎంపిడిఓ కవిరాజు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, ఎంపిడిఓ కవిరాజు,డిప్యూటీ తహశీల్దార్ మురళీ, మండల జెఇ వెంకటేశ్వర్లు, ఎంఈఓ పి.సుభాన్, ఎపిఎం శ్రీనివాసులు, ఎపిఓ మద్దిలేటి, ఎంపిటిసి గోపాల్, శ్యామల, గౌరమ్మ, పగిడ్యాల, సంకిరేణిపల్లె, ప్రాతకోట, లక్ష్మాపురం సర ్పంచ్లు పెరుమాల శేషన్న, యర్రం ప్రభాకరెడ్డి, పిట్టల శేషమ్మ, మండల స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి..

– దోమల నివారణకు స్ప్రే చేయించిన సర్పంచ్..

**కోసిగి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు, ఇందులో భాగంగానే దోమల నివారణకు స్ప్రేచేస్తున్నట్లు మేజరు గ్రామ సర్పంచ్ అయ్యమ్మ, మేజరు గ్రామ కార్యదర్శి తిరుమలేశ్వరరెడ్డిలు తెలిపారు.. శుక్రవారం గ్రామంలోని1వ వార్డులో పాటు రామకృష్ణమ్మవ్వ గుడి ఆవరణ ప్రాంతంలో, వైద్యశాల ఆవరణంలో సీనియర్ నాయకులు మాణిక్యరాజు,రాజేష్ల ఆధ్వర్యంలో వారు పంచాయితీ సిబ్బందితో స్ప్రే చేయించారు..పలు చోట్ల డ్రైనేజీలలో బయోస్ప్రెక్స్ దోమల లార్వానివారణకు ద్రావణం ద్వారా స్ప్రే చేయించారు.. ఈ వర్షాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగాదోమలు వ్యాప్తి చెందకుండా ఈ పనులు చేపట్టినట్లు వారు తెలిపారు..అలాగే ప్రతి ఒక్కరు తమతమ ఇళ్ల ముందు అపరిశుభ్రంగా లేకుండా చూసుకోవాలని, తాగునీటిని వేడి చేసుకుని చల్లార్చుకుని తాగాలని సూచించారు..ముఖ్యంగా ఇళ్ల ముందు, మురికి కాలువల్లోనీరు నిల్వ ఉండకుండ చూసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది దుబ్బఈరన్న, థామస్, రాఘవేంద్ర,తదితరులు పాల్గొన్నారు..

## పింజారి లాలమ్మ మృతి పట్ల సంతాపం

**తుగ్గలి,ఆగస్టు 2,ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాంపురం గ్రామంలో పింజారి లాలమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. దీంతో ఆమె మృతిచెందిన విషయం తెలుసుకున్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి,మాజీ జెడ్పి చైర్మన్ బత్తిన వెంకటరాముడు,టిడిపి సీనియర్ నాయకుడు ఎర్రగుడి బిసి వెంకటస్వామి,టిడిపి మండల ఉపాధ్యక్షుడు కొట్టాల వెంకటరామచౌదరి,స్థానిక టిడిపి నాయకులు భీమలింగప్ప,మల్లయ్య,చంద్రన్నలు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం

**తుగ్గలి,ఆగస్టు 2,ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడడంతో మండల పరిధిలోని మారెళ్ళ గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ రాంకొండ వెంకటేశ్వర్లు మాదిగ,జిల్లా నాయకులు చిన్న అంజి,ముత్యాల ఈశ్వరయ్యలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30ఏళ్ల పోరాటం ఫలించిందని వ్యాఖ్యానించారు. వర్గీకరణ పోరాటంలో వాలామంది అసువులు బాసారని ఈ విజయం అమరవీరుల కుటుంబాలకు అంకితం అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చు గురుమూర్తి,మునిస్వామి,నాగభూషణం,జయన్న,రాకేష్,గల నాగేషుడు, కురువ గురుమూర్తి,ముత్యాల రంగనేత,గాలి లక్ష్మన్న,దశరథ చింతల మురళీ, ఇమ్మానియేల్,హనుమంతు,మెకానిక్,మోహన్,కప్పల మధు తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు

**ఆదోని రూరల్,ఆగస్టు 2,ప్రభాతవార్త :** వర్షాలు బాగా కురవాలని మండల పరిధిలోని పెద్దహరివాణం గ్రామంలో ముస్లిం సోదరులు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడిచినా వర్షాలు కురవకపోవడంతో వేసిన పంటలు వాడుముఖం పట్టి కరువుఛాయలు అలుముకోవడంతో వర్షం కోసం ప్రార్థనలు చేసినట్లు ముస్లిం సోదరులు తెలిపారు. సాగు చేసిన పంటలు ఎండిపోవడంతో ఏమి చేయాలో తోచక రైతులు ఆకాశం వైపు వర్షం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. తమ గ్రామంతో పాటు రాష్ట్రం మొత్తం వర్షం కురవాలని ముస్లిం సోదరులు అల్లాహ్ను వేడుకున్నారు. సామూహికంగా ముస్లింలందరు సలాతుల్ ఇస్తిస్ఖా నమాజ్ చేశారు. ఈ నమాజ్తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో రోజుసాబ్,గౌస్పీర్,ఇమ్మర్ హుస్సేన్,కబుర్గన్,బర్కతుల్లా,సుభాన్, ఆరిఫ్, అబ్బు,గఫూర్,మౌలా,మహబూబ్ పాషా తదితరులున్నారు.

## ఎస్సి వర్గీకరణ తీర్పు చారిత్రాత్మకం

– టిడిపి ఎస్సి సెల్ నాయకుడు కొత్తూరు నాగరాజు

**తుగ్గలి,ఆగస్టు 2,ప్రభాతవార్త :** భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎస్సి వర్గీకరణపై ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైన విషయమని టిడిపి ఎస్సి సెల్ నాయకుడు కొత్తూరు నాగరాజు అన్నారు. శుక్రవారం పగిడిరాయి,కొత్తూరు గ్రామాల్లో ఎస్సి వర్గీకరణ తీర్పును తాము స్వాగతిస్తున్నామని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30ఏళ్ల సుదీర్ఘ పోరాటం మాదిగల కల నేటికి సాకారమైందని హర్షం వ్యక్తం చేశారు. ఎస్సి వర్గీకరణ కోసం ప్రతిఒక్కరి విజయం అన్నారు. వర్గీకరణ కోసం మాదిగలు ఎన్నో త్యాగాలు చేశారన్నారు. ఈ తీర్పు వల్ల ఎస్సి,ఎస్టీ వెనుకబడిన కులాలకు విద్య,ఉద్యోగ,రాజకీయాల్లో సామాజిక అవకాశాలలో లబ్ధి చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వర్గీకరణ కోసం పోరాటం చేసిన మాదిగ అమరవీరులకు జోహార్ అర్పిస్తున్నామన్నారు.

## వర్గీకరణతో సమాన అవకాశాలు

– ఎమ్మార్పీఎస్ రాయలసీమల జిల్లాల అధ్యక్షుడు చిప్పగిరి లక్ష్మీనారాయణ మాదిగ

**ఆలూరు,ఆగస్టు 2,ప్రభాతవార్త :** వర్గీకరణతో సమాన అవకాశాలు,సుప్రీం కోర్టు తీర్పు న్యాయాన్ని బ్రతికించిందని ఎమ్మార్పీఎస్ రాయలసీమల జిల్లాల అధ్యక్షుడు చిప్పగిరి లక్ష్మీనారాయణ మాదిగ అన్నారు. శుక్రవారం పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి క్షీర నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కోసం పెద్దలు మందకృష్ణ మాదిగ,ఆశిక్ ప్రకాష్ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఎస్సి సామాజిక వర్గంలో 62కులకులాలను ఏబిసిడిలుగా కొన్ని దశాబ్దాలుగా ఉద్యమాలు చేస్తున్నామని వర్గీకరణపై సుప్రీం కోర్టు ధర్మాసనం సానుకూల తీర్పు ఇవ్వడం ద్వారా ఎస్సిలందరికి సమాన అవకాశాలు దక్కేలా బాటలు వేసిందని హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ ఆదోని డివిజన్ అధ్యక్షులు యుల్లప్ప మాదిగ,కత్తి రామాంజనేయులు,నరసప్ప,మసాల జగన్,ఆలూరు టౌన్ అధ్యక్షులు చంద్ర,హొళగుంద దుర్గా ప్రసాద్,కొమ్ము రామాంజి,హులేబీడు రామలింగ తదితరులు పాల్గొన్నారు.

## అంకాళమ్మ వారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు02,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం,విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది.ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం,విశేష అర్చనలు,పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి.కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం,ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది.చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి,సర్పంలో చుట్టబడిన ధమురుకం ఉండగా,ఎడమవైపున పానపాత్ర,త్రిశూలం ఉన్నాయి.కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను,కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం,కుంకుమోదకం,గందోదకం,పుష్పోదకం,విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## ఎస్సి వర్గీకరణపై సుప్రీం తీర్పు పట్ల హర్షం

**ఆదోని రూరల్,ఆగస్టు 2,ప్రభాతవార్త** ఎస్సి వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు పట్ల ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఇస్వి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నాగప్ప తదితరులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర్లకు వైభవంగా కళ్యాణ మహోత్సవం

**బనగానపల్లెరూరల్, ఆగస్టు2, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు మాసశివరాత్రి సందర్భంగా శుక్రవారం శ్రీ స్వామి అమ్మవార్లకు అత్యంత వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు వేకువజాము నుంచే శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు ఆలయ అర్చకులు నిర్వహించారు. మాసశివరాత్రి కావడంతో పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. సాయంకాలం ఆలయ ప్రాంగణంలోని నందిమండపంలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి వేదపండితులు శ్రీస్వామివారికి వేదమంత్రోచ్చరణల మధ్య కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ వేడుక కన్నులపండువగా జరిగింది. అక్కడికి వచ్చిన భక్తులు శ్రీస్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి తరించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్శర్మ, దేవుడు, రాఘవేంద్రశర్మ, ఆలయ సిబ్బంది రమేష్బాబు, ప్రసాద్లు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం

**హొళగుంద,ఆగస్టు 2,ప్రభాతవార్త :** ఎస్సి వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయమని ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం అమానుల్లా అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎస్సి వర్గీకణ తీర్పుకు బిజెపికి ఏ సంబంధం లేదన్నారు. వర్గీకరణ చేస్తామని మాదిగలను బిజెపి మోసం చేసిందన్నారు. ఫుల్ మెజార్టీ ఉన్న ఆర్టికల్ 341కి సవరణ చేయలేదన్నారు. ఈ తర్పు రావడంలో పంజాబ్ ప్రభుత్వంతో పాటు గతంలో కాంగ్రెస్ మిత్రపక్షమైన ఆమ్ ఆద్మీ పార్టీ మరియు కాంగ్రెస్ సీనియర్ న్యాయవాదులు సిబిల్ కుర్షిద్ పాత్ర ఉందన్నారు. చంద్రబాబు కేసులో వాదనలు వినిపించిన సిద్ధార్థ లూత్ర వర్గీకరణకు అనుకూలంగా వాదించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కాలనీవాసులు,కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ ఉరుకుంద స్వామి సన్నిధికి భారీగా పాదయాత్రగా వెళ్లిన భక్తులు

**కోడుమూరు,ఆగస్టు 2, ప్రభాతవార్త :** శ్రావణమాస ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం స్థానిక సాయి బాబ సన్నిధి నుంచి పట్టణ పురవీధుల గుండా శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి సన్నిధికి భారీగా భక్తులు పాదయాత్రగా వెళ్లారు. గత 26 ఏళ్ల నుంచి కోడుమూరు నుంచి కౌతాలం మండలం ఉరుకుంద గ్రామంలో వెలసిన శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి సన్నిధికి పాదయాత్రగా వెళ్లడం ఇక్కడి సాంప్రదాయంగా మారింది. వందలాదిగా వెళ్లే భక్తులు అమావాస్య రోజున స్వామి సన్నిధికి చేరుకొని అక్కడ స్వామికి ప్రత్యేక పూజలు గావిస్తున్నారు. అనవాయితీగా మారిన ఈ పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు భక్తులు పట్టణంలోని పండ్ల ఉరుకుంద,నరసింహులు,భీముడు, లక్ష్మీనారాయణ,నటరాజ్ తదితరులంతా భక్తులకు వెన్నంటి ఉంటూ పాదయాత్రకు సహకరిస్తారు. అంతే గాక ఇక్కడ నుంచి వెళ్లే భక్తులతో పాటు ఆయా గ్రామాల నుంచి భక్తులు వీరి వెంటే పాదయాత్రగా ఉరుకుంద స్వామి సన్నిధికి వెళ్తారు. మార్గమధ్యలో భక్తులకు ఆయా గ్రామాలకు చెందిన ఉరుకుంద ఈరన్న స్వామి భక్తులు తాగు నీటి వసతి,భోజన సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఏది ఎమైన ప్రతి ఏటా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని భక్తులు పట్టణ పురవీధుల గుండా మంగళ వాయిద్యాలు,భజనలు, ఉరుకుంద ఈరన్న స్వామి పాటలు పాడుకుంటూ పాదయాత్రను సాగించారు.

## పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**కోడుమూరు,ఆగస్టు 2, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం కల్లపారి గ్రామంలో సాగు చేసిన పత్తి పంటలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. ప్రస్తుత సీజన్ ఆధారంగా రైతులు మోతాదుకు మించి క్రిమీ సంహారక మందులు వాడరాదని సూచించారు. పత్తి పంటను ఆశించే తెల్ల,పచ్చదోమ నివారణలకు వేప నూనేతో పాటు ఆస్పేట్ మందుతో స్ప్రే చేయించాలని తెలిపారు. పత్తి పంటలో ముఖ్యంగా గులాభీ రంగు ఆకులుగా మార్చే పురుగుల ఉధృతిని అరికట్టడానికి పొలంలో పసుపు పచ్చ జిగురుటలు ఎకరానికి 20దాగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే కంది పంటలో ఎండు తెగులు నివారణకు కార్బడైంజామ్ లేదా మెటాలక్సిల్ మందులను వాడాలని చెప్పారు. పంటను ఆశించే చీడ పురుగుల నివారణకు తప్పని సరిగా వ్యవసాయ అధికారుల సూచనల మేరకే మందులను వినియోగించాలని సూచించారు.

## యంపి రాయలసీమ కరువును శాశ్వతముగా నివారించగలదు

**కోవెలకుంట్ల,అగస్టు 2,ప్రభాతవార్త :** నంద్యాల యంపి బైరెడ్డి శబరి కరువు ప్రాంతమైన రాయలసీమను శాశ్వతముకరువ లేకుండా నివారించలదనే నమ్మకము మాకు కలుగుతుందని రాష్టట తెలుగుదు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శిగడ్డంరామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారము అయన కోవెలకుంట్లలో విలేకర్లతో మాట్లాడుతూ తండ్రి మాజీ యంయల్ఎ బైరెడ్డి రాజశేఖరెడ్డి సీమ జలాల కోసం ఎంతో శ్రమించాడని తండ్రి వారసత్వమును అంది పుచ్చుకుని మొదటి సారి యండి బాద్యతలు చేపట్టిన వెంటే పార్లమెంటులో సీమ కరువు వెనుకబడిన జిల్లాలంటూ మాట్లాడటము జరిగిందని చెప్పారు.సీమకు నీటి అవసరాలను ముఖ్యమంత్రి వద్ద చర్చించడము చాలా గొప్ప విషయమన్నారు.రాయలసీమ వాసిగా వారి కష్టాలగురించి మాట్లాడటము చాలా అబినందనీయమన్నారు. అలాగే ముఖ్యమంత్రికి తీగల వంతెన కాకుండా బ్రిడ్జ్ కమ్ బ్యారేజి నిర్మించాలని వివరించడము చాలా సంతోషమన్నారు. రాయల సీమ కరువు ఈమె శాశ్వతముగా నివారిస్తుందనే నమ్మకము కలుగుతుందని చెప్పారు.

## కాటసాని నాగార్జునరెడ్డికి ఘననివాళి

**బనగానపల్లె, ఆగస్టు2, ప్రభాతవార్త:** యువనాయకుడు కాటసాని నాగార్జునరెడ్డి 35వ జయంతి సందర్భంగా శుక్రవారం ఘాట్ వద్ద మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మ, వైఎస్సార్సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. మును ్మందు మరెన్నో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు అన్నారు.

## రైతులు తప్పనిసరిగా పంటనమోదు చేసుకోవాలి

**పత్తికొండ,ఆగస్టు 2,ప్రభాతవార్త :** ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-పంటనమోదు చేసుకోవాలని వ్యవసాయ డివిజన్ అధికారి విజయమోహన్ కుమార్,మండల వ్యవసాయాధికారి వెంకటరాముడులు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కోతిరాళ్ల గ్రామంలో పంటనమోదు కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పంట నమోదు ద్వారా రాయితీ పథకాలు,పంటల భీమా,పంట కొనుగోలు,అమ్మకాలు వంటివి ఈ-పంట నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. కావున ప్రతిఒక్క రైతు తప్పనిసరిగా పంటనమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రియాజ్ భాష,రైతు సేవ కేంద్ర సిబ్బంది శ్రీకాంత్,సహాయకులు,రైతులు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

– ఆలూరు తెదేపా ఇంచార్ ్జ వీరభద్రగౌడ్

**ఆలూరు,ఆగస్టు 2,ప్రభాతవార్త :** ఎస్సి వర్గీకరణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎనలేని కృషి చేశారని ఆలూరు తెదేపా ఇంచార్ ్జ వీరభద్రగౌడ్ అన్నారు. శుక్రవారం ఆలూరు పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఎస్సి వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు పట్ల ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి కేక్కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయమన్నారు. ఎస్సి వర్గీకరణ వల్ల ఉపకులాలకు మేలు జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు వీరభద్రగౌడ్ను పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాలుక అధ్యక్షులు కత్తి రామాంజనేయులు,హొళగుంద దుర్గాప్రసాద్,గూళ్యం యల్లప్ప,నరసప్ప,కొమ్ము రామాంజి,మసాల జగన్,బెట్టింగ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీల్లో వర్గీకరణ సంబరాలు..

:-వేడుకలు జరుపుకున్న ఎంఆర్పియస్, ఎంఎస్పి..

:-సర్కిల్లో టపాసులు పేల్చి సంబురాలు, కేక్ కటింగ్లు..

**కోసిగి, ఆగస్టు 2, ప్రభాతవార్త :**
ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా వర్గీకరణ సబబే అంటూ భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు వెల్లడించిన ఎస్సీ మాదిగసామాజిక వర్గ శ్రేణుల్లో సంబురాలు నెలకొన్నాయి..ఇందులో భాగంగా శుక్రవారం కోసిగిలోని ఎంఆర్పియస్, ఎంఎస్పీ నేతలుదుర్గప్ప, చింతకుంట సామేల్, చింతకుంట నాగరాజు, మొండి నరసింహులు, చిదానందల ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూత్యాగధనులకు, పోరాట యోధులకు నివాళ్లులు అర్పిస్తూ, ఉద్యమ నేతలకు పాలభిషేకం చేస్తూ వేడుకలు నిర్వహించారు..సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం అంటూ ఎంఆర్పియస్, ఎంఎస్పీల సారధ్యంలో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచారు.. అంతేకాకవైఎస్ఆర్ సర్కిల్లో భారీ జన సమీకరణతో సందడి చేసి సంబురాలు చేస్తూ మందకృష్ణ మాదిగ నాయకత్వం జిందాబాద్ అంటూనినాదాలతో హోరెత్తించారు..అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత నోటిఫికేషన్లలో వర్గీకరన అమలు చేయాలని,, అన్ని రంగాల్లోమాదిగలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు..రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో ఎంఆర్పియస్ వ్యవస్థాపకులుమందకృష్ణమాదిగ చేసిన పోరాట ఫలితమే నేడు ఈ రిజర్వేషన్ల సాధన విజయమన్నారు.. ఈ సందర్భంగా సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నాయకులు రాజారామ్, లక్ష్మయ్య, గౌరవ అధ్యక్షులు కొమ్మురామన్న, విజయ్కుమార్, హనుమంతు,కోడి ఉరుకుందు, రుద్రముని, నరసయ్య, సంజిపోగు ఉరుకుందు, రాజు, ప్రకాష్, రాములు, అంజినేయ, నరసింహులు, బసప్ప,బండిబాబు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు..

## చంద్రబాబుతోనే ఎస్సి వర్గీకరణ సాధ్యం

– ఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు బొగ్గుల ఏసేపు

**పెద్దకడుబూరు,ఆగస్టు 2,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎస్సి వర్గీకరణ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని మాదిగలు ఎస్సి వర్గీకరణ కోసం 30ఏళ్లుగా పోరాటం చేస్తున్నారని ఇటీవల ఎస్సి వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో మాదిగల కల నెరవేరిందని టిడిపి ఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు బొగ్గుల ఏసేపు అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 1996లోనే ఎస్సి వర్గీకరణ కోసం చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. మాదిగ ఉప కులాలకు వర్గీకరణతోనే న్యాయం జరుగుతుందన్నారు. ఎస్సి వర్గీకరణ కోసం కృషి చేస్తున్న సిఎం చంద్రబాబునాయుడుకు,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వర్గీకరణ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. వీలైనంత త్వరగా రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ బిల్లును అమలు చేస్తే ఎప్పటికీ మాదిగలంతా టిడిపి ప్రభుత్వానికి రుణపడి ఉంటారన్నారు.

## తల్లిపాలే శిశువుకు మేలు-ఐసిడిఎస్

**వెల్దుర్తి,ఆగస్టు2,ప్రభాతవార్త :** తల్లిపాలే శిశువుకు మేలు అని వెల్దుర్తి ప్రాజెక్టు ఐసిడిఎస్ అధికారులు అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలోని 1,2,12వ అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం అంగన్వాడీ వర్కర్స్ ,ఆరోగ్యశాఖ,ఆశావర్కర్లతో కలిసి తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.ఈ నెల 1నుంచి 8వ తేది వరకు ఈ తల్లిపాల వారోత్సవాలు ఉన్నాయని వారు తెలిపారు.ఈ సందర్భంగా ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో తల్లులకు తల్లిపాల వారోత్సవాల గురించి తల్లిపాల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ర్యాలీ చేపట్టారు.అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో గల అంగన్వాడీ కేంద్రాల్లో ఈ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సచివాలయం వైద్యసిబ్బంది రంగవల్లి, ఎంఎల్హెచ్ఎల్పి అరుణ,అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమీనా,జ్యోతి,మాబున్ని, షబానా,ఆశావర్కర్స్ బజారమ్మ,రిజ్వాన తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

**ఆదోని రూరల్,ఆగస్టు 2,ప్రభాతవార్త** పట్టణంలోని మండగిరి హైస్కూల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్ అన్నారు. శుక్రవారం డిఎస్ఎఫ్ ఆద్వర్యంలో మండిగిరి హైస్కూల్లో అకస్మాత్తుగా భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ మెనూప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు గదులు లేక ఇబ్బంది పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నాడు-నేడు పనులు మొదలు పెట్టాలన్నారు. విద్యార్థుల సమస్యల కోసం డిఎస్ఎఫ్ అలుపెరుగని పోరాటాలు చేస్తుందన్నారు. తక్షణమే హైస్కూల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ డివిజన్ ప్రధాన కార్యదరి ్శ రఘు,పట్టణ కార్యదర్శి వినీల్,రాజేష్,వీరభద్ర తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

– ఆలూరు సిఐ కె శ్రీనివాసనాయక్

**ఆలూరు,ఆగస్టు 2,ప్రభాతవార్త :** ప్రశాంతమైన గ్రామాల్లో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టివారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆలూరు సిఐ కె శ్రీనివాసనాయక్ హెచ్చరించారు. శుక్రవారం ఆలూరు సిఐగా శ్రీనివాసనాయక్ భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన గ్రామాల్లో ఎవ్వరు అల్లకు పాల్పడకుండ అందరు అన్నదమ్ముల వలె కలిసిమెలసి ఉండాలన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు వర్గీకరణపై ఇచ్చిన తీర్పు సంతోషకరం

– వెల్దుర్తిలో ఏపి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్కు నివాళులు...

**వెల్దుర్తి,ఆగస్టు2,ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పు సంతోషకర విషయమని ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దాదిపోగు నవీన్ అన్నారు.ఈ సందర్భంగా నవీన్ జిల్లా,మండల నాయకులతో కలిసి శుక్రవారం పాతబస్టాండ్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు.అనంతరం దాదిపోగు నవీన్ మాట్లాడుతూ వర్గీకరణను ఆయా రాష్ట్రాలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని త్వరలోనే ఏపి ప్రభుత్వం అమలు చేయాలని ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ వర్గీకరణకు పాటుపడిన ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరేపోగు వెంకటేశ్వరరావు, నాయకులకు,కార్యకర్తలకు ఏపి ఎమ్మార్పీఎస్ తరపున ఉద్యమ నమస్కారాలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దాదిపోగు నవీన్,జిల్లా నాయకులు టైలర్ రాముడు,టైలర్ క్రిష్ణ,దానియేలు,రామగిడ్డయ్య,మండల నాయకులు పెద్దరంగడు,చిన్నఅయ్యన్న, సురేష్, యల్లక్రిష్ణ,హనుమంతు,తిరుపాలు,రాముడు,గ్రామనాయకులు మద్దిలేటి,మధు,ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల నిర్వహణకు నిధులు మంజూరు చేయాలి

**బనగానపల్లెరూరల్, ఆగస్టు2, ప్రభాతవార్త:** గడిచిన నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలతోపాటు ఇతర పాఠశాల నిర్వహణ గ్రాంట్లు విడుదల చేయకపోవడం వల్ల ప్రధానోపాధ్యాయులకు పాఠశాలల నిర్వహణ చాలా భారంగా మారిందని ఈ మేరకు నూతన ప్రభుత్వంలోనైనా ప్రభుత్వ పాఠశాలలకు పాఠశాల నిర్వహణ నిధులు మంజూరు చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.మధుసూదన్రావు, జిల్లా ఉపాధ్యక్షులు జి.లింగమయ్యలు కోరారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు గత మూడు నాలుగు సంవత్సరాల నుండి వారి సొంత డబ్బులతో పాఠశాల నిర్వహణ నిర్వహిస్తూ అనేకరకరమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నరన్నారు. ప్రభుత్వ పాఠశాల నిర్వహణ సాఫీగా, ఎటువంటి ఒత్తిడి లేకుండా జరగాలంటే వాటికి అవసరమైన నిధులు మంజూరు కావాల్సి ఉంటుందని తెలిపారు. అదే విధంగా పాఠశాలల్లో 117జీవో అమలు కావడం వల్ల అనేక పాఠశాలలు మూతపడిపోవడమే కాకుండా ఆ పాఠశాలలు ఒకరిద్దరూ విద్యార్థులతో మిగిలిపోయిన పాఠశాలలుగా మిగిలిపోవడం జరిగిందని దీంతో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. కావునా విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే 117వ జీవోను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కోరారు. అలాగే అవుకు మండలంలో మండల అధ్యక్షులు పోలియా అధ్యక్షతన సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అందులో పాల్గొని పాఠశాలలో ఉన్న సమస్యలను, పాఠశాల నిర్వహణ ఒక సమస ్యగా మారిందని అందుకు తగిన గ్రాంట్స్ను మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చెర్లోపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మద్దిలేటి, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.ఓబులేసు, నాయకులు శేఖర్, కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

## ఆడ పిల్లలను మగ పిల్లలతో సమానంగా పెంచండి

**బేతంచెర్ల, ఆగస్టు2, ప్రభాతవార్త:** సమాజంలో ఆడ పిల్లలను విద్యతోపాటు అన్ని రంగాల్లో మగ పిల్లలతో సమానంగా పెంచుతూ వారిని రక్షించుకోవాల్సిన బాధ్యత, చదివించాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పై ఉందని డోన్ సీడీపీవో శంషాబేగం అన్నారు. శుక్రవారం స్థానిక సరస్వతి శిశుమందిరం ఉన్నత పాఠశాల నందు జరిగిన బేఠి బచావో బేఠి పడావో కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఆడ పిల్లలను చులకనగా చూడకుండా మగ పిల్లలతో సమానంగా చదివించడం, అన్ని రంగాల్లో వారి ప్రతిభను చాటుకునేలా ప్రోత్సహించాలన్నారు. అలాగే ఆడ పిల్లలను రక్షించుకోవడంతోపాటు ఉన్నత స్థాయి చదువులను అభ్యసించేలాగా ప్రోత్సహించాలన్నారు. సమాజంలో ఆడ పిల్లల శాతం తగ్గితే ప్రమాదం ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే మన దేశంలో 50 శాతం మంది మహిళలు మాత్రమే ఉన్నారని దీనంతటికి కారణం ఆడ పిల్లల పట్ల చూపుతున్న చులకన భావనే కారణమని ఎంపిడివో రవిప్రసాద్ అన్నారు. వైద్యాధికారిణి సాగరిక మాట్లాడుతూ ఆడపిల్లల్లో బాల్యం, యవ్వనం, కౌమరం, వయోజనం గురించి వివరించడం జరిగింది. బాలికలకు కౌమరదశలో శారీరకంగా, మానసికంగా వచ్చే మార్పుల పై అవగాహన కల్పించడంతోపాటు సమాజం పట్ల వారిలో అవగాహన పెంచాలని ఆమె హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, షేబారాణి, సూపర్వైజర్ శ్రీదేవి, ఆయా క్లస్టర్ల అంగన్వాడీ టీచర్స్ , ఆయాలు పాల్గొన్నారు.

## 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఫలించింది

**కొలిమిగుండ్ల, ఆగస్టు2, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో శుక్రవారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎంఎస్పీ మండల అధ్యక్షులు గోపాల్ గారి దస్తగిరి మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తోట్ల నాగాంజనేయులు మాదిగ ఆధ్వర్యంలో మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం కేక్కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1వ తేదిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఎస్సీ ఏ,బి,సి,డి వర్గీకరణను సమర్థిస్తూ అమలుచేసే అధికారం రా ష్ట్రాలకు అప్పగిస్తూ తీర్పు ఇవ్వడం పట్ల మాదిగల 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఆకాంక్ష నెరవేరిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శివనారాయణ తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే అమలుచేసి మాదిగలకు, ఇతర ఉపకులాలకు ఉద్యోగ, ఉపాధి, విద్య, వైద్య రంగాల్లో అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటకృష్ణయ్య, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు మండ్ల రామాంజనేయులు, సంజామల మండల ఎమ్మార్పీఎస్ నాయకులు చింతమాను కంబగిరి, లింగాల రాంమోహన్ తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా కాలువ ద్వారా సాగునీరు ఇవ్వాలి

**దేవనకొండ,ఆగస్టు 2,ప్రభాతవార్త**
హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా పంటపొలాలకు సాగునీరు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె మద్దిలేటిశెట్టి,మండల ప్రధాన కార్యదర్శి ఎం నరసారావులు డిమాండ్ చేశారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ముందు రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా 86వేల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యం ఉన్నప్పటికీ కేవలం దేవనకొండ మండలానికి 46వేల హెక్టార్లకు సాగునీరు ఇచ్చే దిశగా ప్రభుత్వం గణాంకాలు చెబుతున్నాయన్నారు. కానీ పంట కాలువల నిర్మాణం లేకపోవడం వలన రైతాంగానికి పూర్తిస్థాయిలో నీటిని నోచుకోలేని గ్రామాలు చాలా ఉన్నాయన్నారు. సంబంధిత ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి చివరి ఆయకట్టు రైతాంగానికి సాగునీరు అందించడంలో భాగంగా తక్షణమే పంటకాలువల నిర్మాణం పూర్తి చేసి మండల రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. నేటివరకు హంద్రీనీవా నీళ్లకు నోచుకోని మిగులు గ్రామాల రైతాంగాన్ని ఆదుకోవడంలో భాగంగా సాగు,తాగునీరు అందించడంలో వేగవంతమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి వడ్డే రాజశేఖర్,ఏపి రైతుసంఘం మండల అధ్యక్షులు నాగరాజు,నల్లచెలిమిల శాఖ కార్యదర్శి బజారి,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రామాంజనేయులు,సిపిఐ మండల నాయకులు రంగన్న, రంగస్వామి, నరసింహులు,చంటి,నరసింహులు,కోదండ,మహబూబ్భాషా తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త మృతి పార్టీకి తీరని లోటు...

**కౌతాళంరూరల్, ఆగస్టు02, ప్రభాతవార్త;** కార్యకర్తల మృతి పార్టీకి తీరని లోటని మంత్రాలయం సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య వాపోయారు. గత గురువారం రాత్రి మండలంలోనిచూడి గ్రామానికి చెందిన కార్యకర్త బింగయ్యగారి చంద్రయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న టీడీపీ సీనియర్ నాయకులు గ్రామానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితా కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామ నాయకులు సురేష్, శ్రీధర , పూజారి, ఉసేన్‌బాషా, రామాంజనేయులు, ఈరన్న, వెంకటేష్, సీనియర్ నాయకులు లక్కే గోవిందు, తెలుగు యువత బసవరాజు, మణికంఠ, యంకన్న ఉన్నారు.

## పుట్టిన బిడ్డలకు తల్లిపాలు కొనసాగించేందుకు సహకరిద్దాం



**పత్తికొండ,ఆగస్టు 2,ప్రభాతవార్త :** పుట్టిన బిడ్డలకు తల్లిపాలు కొనసాగించేందుకు సహకరిద్దామని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కల్పన అన్నారు. శుక్రవారం ప్రపంచ తల్లిపాల వార్షికోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం తల్లి బిడ్డల ఇద్దరి హక్కు అన్నారు. పిల్లలు ఆరోగ్యవంతంగా పెరిగి అభివృద్ధి చెందడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ,కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల వారు ఎంతో గొప్ప కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. బిడ్డలకు పుట్టిన మొదటి గంటలోపే తల్లిపాలు ప్రారంభించడం,మొదటి 6నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇప్పించాలని ఆరు నెలల మీదట అన్నం,కుటుంబ ఆహారం ప్రారంభించాలనా న్నరు. ఐసిడిఎస్ నడుపుతున్న అంగన్‌వాడి సెంటర్‌లో బాలామృతం కూడా పిల్లలకు ఎంతో పనిచేస్తుందని సూచించారు. కావున ప్రతి తల్లి కూడా పిల్లలకు తల్లిపాలే ఇచ్చే విధంగా సహకరించాలన్నారు. సుంకులమ్మ,గౌతమి,సిబ్బంది తదితరులున్నారు.

## పేదలకు అల్పాహారం పంపిణీ - మానవసేవే మాధవ సేవ



**ఆదోనిలీగల్, ఆగస్టు02, ప్రభాతవార్త;** పేదలకు తమకున్న దాట్లో అమృత సాయం చేయాలన్న తపనతో ఏదో రీతిలో సేవ చేశారు. ఆదోని పట్టణంలోని ఎస్‌కేడీ కాలనీ 3వ రోడ్డులో ఉన్న సాయి టిఫిన్ సెంటర్ యజమాని ఐ.శ్రీనివాసులు శుక్రవారం మధ్యాహ్నం పట్టణంలోని రైలే ్వస్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఉన్న అనాథలు, బెగ్గర్‌లకు అల్పాహారం పంపిణీ చేసి తనదైన శైలిలో మానవత్వాన్ని చాటుకున్నాడు. దాదాపు 150 మందికి అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సృష్టిలో ఏదీ శాశ్వతంకాదని, తమకున్న దాంట్లో తోచినంత సేవ చేస్తే భగవంతుడి దగ్గరవుతామన్నారు. పేదలకు అల్పాహారం అందించడంలో తమకు ఎంతో తృప్తి, సంతోషం ఉందని పేర్కొన్నారు.

## ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని పున:ప్రారంభించాలి

**దేవనకొండ,ఆగస్టు 2,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని తక్షణమే పున:ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిఆర్‌ఓ మధుసూదన్‌రావుకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నిత్యం కరువు,కాటకాలతో సతమతమవుతుందన్నారు. కరువుతో పాటు నిరక్షరాస్యత అధికంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని వెళ్లే సమయంలో వారి పిల్లల చదువులకై ప్రభుత్వ పాఠశాలల్లో వదిలివెళ్లడం జరుగుతుందని,మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వ్యయప్రయాసాలతో వందలాదిమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. చదువుకునేందుకు పాఠశాలలు ఉన్నా ఉండేందుకు వసతి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 40ఏళ్లుగా డిఎన్‌టి వసతి గృహం ఉండేదని పక్కా గృహం లేదని ఇతర కారణాలు చూపి నిర్వహణ లోపంతో మూసివేయడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహం లేకపోవడంతో కర్నూలు,ఆదోని సుదూర ప్రాంతాలకు వెళ్లి విద్యనభ్యసిస్తున్నారన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా వాటిని గాలికొదిలేశారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కేంద్రంలో మూసివేసిన బిసి బాలుర వసతి గృహాన్ని పున:ప్రారంభించి,బిసి బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు,భాస్కర్,నాయకులు ఉమేష్,సురేంద్ర,అభి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు నిర్ణయం చరిత్రాత్మకం

**– తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేసిన టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య**

**కౌతాళంరూరల్, ఆగస్టు02, ప్రభాతవార్త;** పేదలందరికీ న్యాయం జరగాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ నిర్ణయంపై చరిత్రాత్మకమైన తీర్పును వెలువరించిందని మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నో సంవత్సరాలుగా అణిచివేతకు గురవుతూ అన్నివిధాలా నష్టపోతున్న ఎస్సీ కులాలకు న్యాయం జరగాలని ఎస్సీ వర్గీకరణ చేస్తే ప్రతిఒక్కరికీ సామాజిక న్యాయం జరుగుతుందని ఏబీసీడీ కేటగిరి చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు ఉప వర్గీకరణ చేసే వెసులుబాటు కల్పించడం శుభ పరిణామమన్నారు. ఆనాడు 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాలో ఉద్యమం మొదలుపెట్టి దాదాపు 3 దశాబ్దాలు పోరాడి ఇప్పుడు అత్యన్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడంతో ఉమ్మడి తెలుగురాష్ట్ర ముఖ్యమంత్రులు ఆమోదం తెలియజేయడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ తీర్పు వల్ల సామాజిక, ఆర్థిక, ఉద్యోగ న్యాయం జరుగుతుందని ఆనాడే సీఎం చంద్రబాబునాయుడు ఆలోచించి నిర్ణయం తీసుకున్నారన్నారు. ధర్మాసనం ఒప్పుకోక ఇన్ని రోజుల తర్వాత ఇప్పుడు న్యాయం జరిగిందని గుర్తు చేశారు.

## నేడు ఆలూరుకు విచ్చేయుచున్న ఆలూరు ముద్దుబిడ్డ పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు



**ఆలూరు,ఆగస్టు 2,ప్రభాతవార్త :** ఆలూరు ముద్దుబిడ్డ పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు నేడు ఆలూరుకు విచ్చేయుచున్నట్లు ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వీరభద్రగౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలకు తెలియజేయడం ఏమనగా నేడు శనివారం మధ్యాహ్నం 3గంటలకు ఆలూరు ముద్దుబిడ్డ,మాజీ కమీషనర్ పత్తిపాటి ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు విచ్చేస్తున్నారన్నారు. కావున ఆలూరు నియోజకవర్గంలోని 6మండలాల తెదేపా కన్వీనర్లు,జడ్‌పిటిసిలు,ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలూరు సాయిబాబా గుడి నుండి తెదేపా కార్యాలయం వరకు ర్యాలీగా స్వాగత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## కెసి కాల్వకు 2,800 క్యూసెక్కుల నీటి విడుదల

**పాములపాడు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** సుంకేసుల జలాశయం నుండి కర్నూలు-కడప కాల్వకు 2,800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మండలంలోని శాంతినిలయం లాకేసుల వద్దకు 1000 క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుంది. అక్కడి నుంచి పూడిచెర్ల ఉప కాల్వకు 900 క్యూసెక్కులు, అలగనూరు ఇన్‌లెట్ చానల్ కాల్వకు 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు కెసికెనాల్ ఏఈ శ్రీనివాసనాయక్ శుక్రవారం తెలిపారు.

## సిఎం చంద్రబాబు ఎస్‌సి వర్గీకరణకు కృషి చేయాలి

**కర్నూలు రూరల్,ఆగస్టు 2,ప్రభాతవార్త :** ఎస్‌సి వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయమని,ముఖ్యమంత్రి చంద్రబాబు ఎస్‌సి వర్గీకరణకు కృషి చేయాలని ఏపి ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రెడ్డిపోగు విజయ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ తీర్పు రావడంలో రాష్ట్ర అధ్యక్షులు రెడ్డిపోగు వెంకటేశ్వరరావు మాదిగ పాత్ర ఉందన్నారు. మాదిగ ఉపకులాలను పరిచయం చేస్తూ ఎస్‌సి వర్గీకరణకు కృషి చేయాలన్నారు. ఎస్‌సి వర్గీకరణకు అసువులు బాసిన అమరవీరులకు ఈ వర్గీకరణ అంకితమన్నారు. ఎస్‌సి వర్గీకరణకు సామాజిక న్యాయం జరిగినందుకు దేశ ప్రధాని మోడీ,సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌లకు వెంకటేశ్వరరావు మాదిగ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపోగు దానంరాజు,సంధ్య,పోగు చిట్టెన్న,వెంకటరత్నం,విజయ్,రవిప్రసాద్ తదితరులున్నారు.

## తల్లి పాలే బిడ్డకు ఒకే ఒక జీవనాధారం



**నందికొట్కూరు,ఆగష్టు 2,ప్రభాతవార్త:** పుట్టిన బిడ్డకు తల్లి పాలే ఒకే ఒక జీవనాధారమని ఐసిడియస్ ప్రాజెక్టు సి.డి.పి.ఓ. కోటేశ్వరి తెలిపారు. ఈ నెల ఒకటవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు జరిగే ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం ఐసిడియస్ కార్యాలయం నుండి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు తల్లి పాలు ఇవ్వడం ఎంపిక కాదని అది నిబద్దతని, తల్లి పాలకు ఎటువంటి ప్రత్యామ్నాయం లేదని,తల్లి పాలు ఇవ్వడం వలన తల్లి బిడ్డ మధ్య భంధాన్ని పెంచుతుందని సిడిపిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.సి.డి.పి.ఓ. మంగవల్లి, సూపర్‌వైజర్లు ఆశీర్వాదమ్మచ నిర్మలమ్మ, వరలక్ష్మి, పావని, అనురాధ, శేషమ్మ, రేణుక, లలితమ్మ, హేమలత, అంగన్వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## 30ఏళ్ల సుదీర్ఘ ఫలితమే ఎస్‌సి వర్గీకరణ

**:- డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం**



**హొళగుంద,ఆగస్టు 2,ప్రభాతవార్త :** 30ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితమే ఎస్‌సి వర్గీకరణ అని దళిత నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు సిహెచ్ శేషగిరి,చిదానందప్ప,హెబ్బటం పక్కీరప్ప,కన్నారావు, కెంచప్ప, సిహెచ్ నాగరాజు,చలపతి,మల్లికార్జున,వెంకటేష్ లు అన్నారు. ఎస్‌సి వర్గీకరణపై సుప్రీం కోర్టు సంచలన తీర్పు ఇవ్వడంతో శుక్రవారం భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అలాగే మందాకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ తీర్పు దళిత జాతికి స్వేచ్ఛను ప్రసాదించినట్లయిందన్నారు. గత 30ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటాలతోనే సుప్రీం కోర్టు ఈ తీర్పు ఇచ్చిందన్నారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొని తన లక్ష్యాన్ని వదలకుండ వర్గీకరణే తన లక్ష్యమని పోరాటం చేసిన ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ తీర్పు సహకరించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బసప్ప,సిద్దప్ప,మృత్యుంజయ, శేషగిరి,గోవిందు,ఈరన్న,పరుశురాం,బుడగజంగాల నాయకులు మారెప్ప,రాము తదితరులున్నారు.

## లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే కఠిన చర్యలు



**పాములపాడు,ఆగష్టు 2,ప్రభాతవార్త:** ఎవరైన లైసెన్స్ లేకుండా తమ దుకాణాలలో ఎరువులు, పురుగు మందులు అమ్మి కఠిన చర్యలు తప్పవని ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ తెలిపారు. శుక్రవారం మండల వ్యవసాయ కేంద్రంలో ఏడిఏ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రతి దుకాణంలో స్టాక్ రిజిష్టర్లు, బిల్ బుక్స్ అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. స్టాక్ రిపోర్ట్ ప్రతి నెల ఐదో తేదీ లోపల కార్యాలయానికి ఇవ్వాలని, అనుమతులు లేని బయోలు దుకాణాలలో అమ్మకూడదని తెలిపారు. అనుమతులు లేని దుకాణాల వివరాలు వ్యవసాయశాఖ అధికారులకు తెలపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో ఫనీశ్వర్‌రెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.

## కార్బోపురాన్ గుళికల వాడకంతో వరిలో కాండము తొలుచు పురుగును నివారించవచ్చు

**నంద్యాల టెక్కె, 02 ఆగష్టు, ప్రభాతవార్త:** వరిలో వచ్చే కాండము తొలుచు పురుగు నివారణకు 160 గ్రాముల కార్బోపురాన్ గుళికల వాడకంతో నివారించవచ్చని మండల వ్యవసాయాధికారి ఇ.ప్రసాదరావు తెలిపారు. శుక్రవారం నంద్యాల మండల పరిధిలోని మునగాల, రాయమాల్పురం గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం వ్యవసాయ సహాయకులు, రైతులతో కలిసి గ్రామాల్లోని వరి నారుమడులను సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి ప్రసాదరావు మాట్లాడుతూ యాజమాన్య పద్ధతులలో భాగంగా 5సెంట్ల నారుమడికి 2కేజీల నత్రజని, ఒక కేజీ భాస్వరం, కేజీ పొటాషియంతో కూడిన ఎరువులను వాడాలని రైతులకు సూచించారు. అలాగే 2గ్రాముల జింకును ఒక లీటరు నీటితో కలిసి పిచికారి చేయడం వల్ల జింకు లోపం నివారించవచ్చని ఆయన తెలిపారు.

## మండలంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపండి



**తుగ్గలి, ఆగస్టు 2,ప్రభాతవార్త :** తుగ్గలి మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబీరసూల్, మండల కార్యదర్శి సుల్తాన్, సీనియర్ నాయకులు రోల్లపాడు వెంకటేశ్వర్లు పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్‌ను కోరారు. శుక్రవారం పత్తికొండ పట్టణంలో టిడిపి కార్యాలయం నందు స్థానిక ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకుని పూలమాలతో ఘనంగా సన్మానించి మండలంలో నెలకొన్న వివిధ సమస్యలను వివరించి వినతిని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుగ్గలి మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని సమస్యలకు నిలయంగా మారిందన్నారు. పాలకులు మారిన పేదల బ్రతుకులు వారి జీవన స్థితిగతులు మారలేదన్నారు. నిత్యం కరువు,కాటకాలతో రైతులు,వ్యవసాయ కూలీలు అప్పుల ఊబిలో కూరుకుపోయి పండు ముసలోళ్లను,పిల్లలను వదిలి కడుపు చేత పట్టుకోని వలసలు వెళ్తున్నారన్నారు. దీంతో మండలంలోని రాంపల్లి,జొన్నగిరి చెరువులను మినీ రిజర్వాయర్లుగా మార్చాలని,ఆ చెరువులకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలన్నారు. క్రిష్ణగిరి నుండి జొన్నగిరి దాకా బిటి రోడ్డు వేయాలన్నారు. శభాష్‌పురం నుండి పత్తికొండకు డబల్ రోడ్డు వేయించాలని,గత టిడిపి ప్రభుత్వంలో ఉప్పర్లపల్లి వద్ద ఏర్పాట్లు చేసిన ఎన్‌టిఆర్ సుజల స్రవంతి మదర్ వాటర్ ప్లాంట్ నుండి గ్రామాల్లోని మినీ వాటర్ ప్లాంట్లకు మినరల్ వాటర్‌ను అందించాలన్నారు. చెరువుల్లో నీరు లేనందువల్ల మొలచిన కంప చెల్లను ఉపాధి హామీ పథకం ద్వారా తొలగించాలని అన్నారు. రద్దయిన హుబ్లీ,విజయవాడ ఎక్స్‌ప్రెస్ రైలు,గుంతకల్-కాచిగూడ ప్యాసింజర్ రైలును పునరుద్దరించి,పాత సమయానికి రాకపోకలు కొనసాగేలా చూడాలన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా తుగ్గలి మండలం కరువు మండలంగా గుర్తించలేదని రైతులను ఆదుకోవడానికి తమవంతు భాధ్యతగా ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఆదోని రూరల్,ఆగస్టు 2,ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు తమ ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ అల్లమ్మ గారి సరళమ్మ,అల్లమ్మ గారి పురుషోత్తంరెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో సర్పంచ్ అల్లమ్మ గారి సరళమ్మ ఆధ్వర్యంలో పురుషోత్తంరెడ్డి పారిశుద్ధ్య కార్మికుల చేత లార్వా లిక్విడ్ మందును పిచికారి చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్దే తమ ధ్యేయమన్నారు. పారిశుద్ధ్య కార్మికుల చేత మురికి కాలువల వద్ద నీరు నిల్వ ఉండకుండ శుభ్రం చేయించినట్లు తెలిపారు. ఎలాంటి అంటువ్యాధులు,దోమలు కానీ ప్రబలకుండ ముందు జాగ్రత్తగా శుభ్రం చేయించడం జరిగిందన్నారు. అలాగే గ్రామస్తులకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు.

## విద్యాసంస్థల్లో డ్రగ్స్ నిర్మూలనకు ప్రహరీ క్లబ్‌లు ఏర్పాటు చేయాలి

**కర్నూలు విద్య, ఆగస్టు 2, ప్రభాతవార్త:** యువత డ్రగ్స్ వాడకం వల్ల యువకులు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని బారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర కోరారు. శుక్రవారం నగరంలోని కలెక్టరు కార్యాలయంలో కర్నూలు జిల్లా రెవిన్యూ అధికారి మదుసూధన్‌రావును కలిసి విద్యాసంస్థల్లో డ్రగ్స్ నిర్మూలనకు తక్షణమే ప్రహరి క్లబ్‌లను ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల్లో వసతి గృహాల్లో డ్రగ్స్ సేవించి యువకులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రహరి క్లబ్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల వాడకాన్ని అరికట్టెందుకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తోడ్పాటు అందించాలని కోరారు. డ్రగ్స్ వాడకంపై కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళి నాయుడు, బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ కోటి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాములు యాదవ్, ప్రధాన కార్యదర్శి భగత్ వేల్పుల గోపాల్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధిహామీ పథకం పనిదినాలు పెంచాలి

**- మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దేవిశెట్టి ప్రకాష్ డిమాండ్**

**ఆదోనిలీగల్, ఆగస్టు02, ప్రభాతవార్త;** ఉపాధి హామీ పథకంలో కూలీలకు పని దినాలను పెంచాలని కాంగ్రెస్ పార్టీ ఆదోని సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దేవిశెట్టి ప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని గ్రామాల్లో పేదరికం నిర్మూలించాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ ఉపాధి గ్రామీణ పథకాన్ని అమలు చేసిందన్నారు. గ్రామంలో నివసిస్తున్న పేద ప్రజలు పట్టణాలకు వలసలు వెళ్లకుండా నివారించాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని చెప్పారు. కానీ గడిచిన కొన్ని సంవత్సరాల నుంచి గ్రామీణ ప్రాంతాల్లో ఈ జాతీయ ఉపాధి హామీ పథకం పని దినాలను ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం పెంచడం లేదన్నారు. సరైన సమయానికి కూలీలకు డబ్బులు కూడా వేయడం లేదన్నారు. దీంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లుట ఈ జాతీయ ఉపాధి గ్రామణ పతకానికి ఏలాంటి నిధులు కేటాయించలేదన్నారు. అలాగే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడి నెలలన్నర కావొస్తున్నా ఇంతవరకు రైతు కూలీల ఖాతాల్లో ఉపాధి డబ్బు జమ కాలేదన్నారు. కనీసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమైన ఆచొరవ చూపి రాష్ట్రంలో ఈ జాతీయ ఉపాధి గ్రామీణ పథకాన్ని పని దినాలు పెంచి రైతులకు సరైన ఏతనాలు చెల్లించాలన్నారు.

## మద్దికెరలో మాదిగల సంబరాలు

**మద్దికెర,ఆగస్టు 2,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో హరిజన కాలనీ నందు శుక్రవారం మాదిగ కులస్తులు బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకుని కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏపి ఎమ్మార్పీఎస్ నాయకుడు పారా రాఘవేంద్ర మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ,సామాజిక న్యాయం కోసం ఇదుముడి గ్రామం నుండి మాదిగ దండోర ఉద్యమ జెండా ప్రారంభమైందని దళితులు 30ఏళ్ల నుంచి పోరాటం చేస్తూ ఎన్ని కష్టాలు ఎదురైనా అంకిత భావంతో జాతి కోసం పోరాడుతూ వచ్చారన్నారు. ఎంతోమంది దళితులు వర్గీకరణ పోరాటాన్ని నీరుగార్చేందుకు ప్రయత్నించారన్నారు. ఉద్యమాన్ని దెబ్బతీసే కుట్రలు చేశారన్నారు. అయితే 30ఏళ్లుగా సాగిన ఈ ఉద్యమం సుప్రీం కోర్టులో న్యాయం గెలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పారా జీవరత్నం,బందారు ఆంజనేయులు,సంజప్ప, జయన్న,హరిప్రసాద్,అనంతరాజ్, గద్దల శాంతరాజ్,రత్నమయ్య,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీవర్గీకరణపై హర్షం -జనసేన నాయకులు

**అవుకు, ఆగష్టు 2, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై అవుకు మండల జనసేన నాయకులు అజిత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అజిత్‌రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై చాల ఉద్యమాలు పుట్టుకొచ్చాయని అందులో ఎమ్మార్పీఎస్ ప్రధానమైందని ఆయన తెలిపారు. ఎమార్పీఎస్‌ను మందకృష్ణ మాదిగ స్థాపించి మాదిగల హక్కుల కోసం పోరాటానికి నాందిపలికారని పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ పాదయాత్ర చేస్తు విద్య, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ సామాజిక అంశాలలో మాదిగలకు దక్కాల్సిన వాట దక్కట్లేదంటూ మాదిగలను చైతన్యపరిస్తు ఎస్సీ కులాలను ఎబిసిడి గ్రూపులుగా విభజించి అయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కోటాను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారని తెలిపారు. బిసిల్లో ఉన్న ఏబిసిడి వర్గీకరణ మాదిరిగానే ఎస్సీలను కూడ ఏబిసిడిలుగా వర్గీకరించి అన్నిరకాలుగా నష్టపోకుండా మాదిగలకు న్యాయం జరిగేలా సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని ఆయన అన్నారు. వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కాబట్టి ఎన్డియే కూటమి మాదిగలు నష్టపోకుండా వర్గీకరణ చేస్తుందని ఆయన తెలిపారు.

## ఎస్సీవర్గీకరణ సబబే అంటూ సుప్రీకోర్టు తీర్పు -దశాబ్దాల కాలం నాటి కల ఫలించిన వేళ



**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 2, ప్రభాతవార్త:** 2000 సంవత్సరంలో ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించి ఎస్సీ రిజర్వేషన్లు ఏబిసిడిలుగా వర్గీకరించి మాదిగలకు న్యాయం చేస్తు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తు ఆగష్టు 1న తేదిన సుప్రీంకోర్టు అయా రాష్ట్రాలల్లో ఆర్థికంగా సామాజికంగా వెనకబడిన అణగారిన వర్గాలుగా ఉన్న కులాల వారికి న్యాయం చేయడం కోసం రిజర్వేషన్లను వర్గీకరించుకోవచ్చు అంటూ తీర్పు ఇచ్చి శుభసందర్భంగా కర్నూలు జిల్లా టిడిపి ఎస్సీసెల్ అధ్యక్షులు ధరూర్ జేమ్స్ అధ్వర్యంలో శుక్రవారం జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో దళిత పితామహులు డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి నారా చంద్రబాబు నాయుడుకు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణకు కృతజ్ఞతలు తెలిపి స్వీట్లు పంచడం జరిగింది. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వర్‌రావు యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర, టిడిపి ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి మద్దికెర కైలాష్, టిఎన్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్, టిఎన్‌టియుసి జిల్లా నాయకులు రామకృష్ణ బాబు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డిపోగు బజారన్న, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు జలిల్ బాష, రామకృష్ణ, ఆనంద్, ఎమ్మార్పీఎస్ నాయకులు రవి మరియు అనేక మంది టిడిపి అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సాయిరాం హోటల్‌పై గుర్తుతెలియని వ్యక్తుల దాడులు

**నంద్యాల క్రైం, ఆగష్టు 2, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని గిరినాథ్ సెంటర్‌లో ఉన్న సాయిరాం హోటల్‌పై గత రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు సాయిరాం హోటల్‌పై దాడిచేసి నానా బిభత్సవం సృష్టించారు. ఈనేపధ్యంలో టూటౌన్ సిఐ రాజారెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గుర్తుతెలియని వ్యక్తులను అదుపులోకి విచారణ చేపట్టారు. సాయిరాం హోటల్‌లో 2021 నుండి కోర్టుకు సంబంధించిన వివాదంలో ఉంది. కానీ కొంత మంది బడా నేతల అండతో మోహన్‌రావు మేనమామ అయినటువంటి రామసుబ్బయ్య బడా నేతల అండదండలతో షట్టర్లను బలవంతంగా తాళాలు వేసినట్లు మోహన్‌రావు ఆరోపించారు సంఘటన నేపధ్యాల అధికార ఒత్తిళ్ళకు తలొగ్గి పోలీస్ అధికారులు వదిలేస్తారా వేచిచూడాల్సి ఉంది. దాడి జరిగిన సాయిరాం యాజమాన్య హోటల్ మాత్రం విషయాన్ని పోలీసులకు సీరియస్‌గా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈనేపధ్యంతో బాధితుడు మోహన్‌రావు కుటుంబం ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, కలెక్టరు రాజకుమారి గణియాకి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈవిషయంలో బడా నేతలు ఇన్‌వాల్‌మెంటు నేపధ్యంలో బాధితులు మోహన్‌రావు కుటుంబానికి న్యాయం జరుగుతుందా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దాడిలో పాల్గొన్న నిందితులను పోలీసుల అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.

## మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో నైతిక విజయం టిడిపిదే



**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 2, ప్రభాతవార్త:** నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఫలితాల గురించి సాక్షి పేపర్‌లో రాసిన కథనాలపై తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మౌర్య ఇన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తమకు 15 మంది కార్పొరేటర్లు ఉన్నారన్నారు. తమకు మొత్తం 75 ఓట్లు రావాల్సి ఉండగా 106 ఓట్లు వచ్చాయని తెలిపారు. 31 ఓట్లు అదనంగా వైసీపీ కార్పొరేటర్లు వేసినట్లు స్పష్టంగా తెలుస్తోందన్నారు. దీన్ని బట్టి వాపు ఎవరిదో, బలం ఎవరిదో తెలుసుకోవాల్సి అవసరం ఉందన్నారు. ఈఫలితాలను బట్టి ఎవరిది నైతిక విజయమో వారే అలోచించుకోవాలని హితువు పలికారు. మంత్రి టీజీ భరత్ స్థానికంగా లేకపోయినప్పటికి సాక్షి కథనాల్లో మంత్రి వ్యూహం విఫలమైందని రాయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. వైసీపీ నాయకులే క్యాంపు రాజకీయాలు చేసి వారి కార్పొరేటర్లును భయభ్రాంతులకు గురిచేసి ఓట్లు వేయించుకున్నారన్నారు. ఈసమావేశంలో నగర అధ్యక్షులు నాగరాజు యాదవ్, కార్పొరేటర్లు కురువ పరమేష్, విజయకుమారి, కైప పద్మలతారెడ్డి, సుజాత, తెలుగుయువత పార్లమెంటు అధ్యక్షులు అబ్బాస్, సీనియర్ నాయకులు గున్నా మార్క్, మోయిన్ బాషా, ఖాదర్ బాషా, సుంకన్న, స్వామిరెడ్డి, అకీమ్, రామాంజనేయులు, శేషు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 2, ప్రభాతవార్త:** కర్నూలు నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పనిచేయుచున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కార్మిక సంఘం ఏఐటియుసి అధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు శుక్రవారం ఉదయం కర్నూలు నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించాం. ఈసందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మునియప్ప మాట్లాడుతూ 2013 సంవత్సరం ప్రావిడెంట్ ఫండ్ సమస్యకు సంబంధించి ప్రస్తుతం అవుట్‌సోర్సింగ్ డ్రైవర్లుగా, లోడర్లుగా పనిచేయునున్న కార్మికుల వేతనాలను కార్మికులకు వేతనాలు చెల్లించి ఒకే దఫాలో రూ.18 వేలు పిఎఫ్ కింద వక్రీకరించడం మున్సిపల్ అధికారులకు సబబు కాదన్నారు. నాల్గు విడతలుగా రికవరీ చేయాలని మున్సిపల్ మున్సిపల్ అనధికారులు విజ్ఞప్తి చేశారు. అవుట్‌సోర్సింగ్ కార్మికులకు 2024 సమ్మెకాలపు వేతనాలను తక్షణమే చెల్లించాలన్నారు. యూనిఫాం స్టిచ్చింగ్ చార్జీలు వెంటనే ఇవ్వాలన్నారు. పనిముట్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొన్న మున్సిపల్ కార్మికులకు ఎన్నికల భత్యం తక్షణమే చెల్లించాలన్నారు. రెగ్యులర్ కార్మికులకు సంబంధించి పెండింగ్ స్టిచ్చింగ్ చార్జీలు 2024-25 ఆర్థికసంవత్సరంలో రావాల్సింది ఉన్న యూనిఫారం, కొబ్బరనూనె, సబ్బులు, చెప్పులు ఇప్పించాలన్నారు. ఏఐటియుసి నగర కార్యదర్శి జి చంద్రశేఖర్, మున్సిపల్ వర్కర్లు, యూనియన్ జిల్లా కార్యదర్శి పుల గుండ పులగం మద్దిలేటి, అవుట్‌సోర్సింగ్ సంఘం నాయకులు సవారి నాగేంద్ర, మాణిక్యంలు పాల్గొన్నారు.

## ఆలూరు నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం..!

:- ఆలూరు వైసిపి ఎమ్మెల్యే విరుపాక్షి



**ఆలూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గ అభివృద్దే తన ఏకైక లక్ష్యమని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అత్తిబెళగల్ గ్రామంలో సిసిరోడ్డు నిర్మాణానికి భూమి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే విరుపాక్షికి గ్రామంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ది చెందాలని, మౌలిక వసతులు కల్పించాలని, రోడ్లు, తాగునీటి వసతి కల్పించాలన్నదే తన తాపత్రయమన్నారు. అలాగే వైకాపా నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రంగమ్మ, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం క్యూలైన్ల సిబ్బంది మద్యంసేవించి వీరంగం...?



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు02, ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో ఎజేన్సిల ద్వారా క్యూలైన్ల వద్ద విధులు నిర్వర్తించే కొందరు సిబ్బంది తాగి వచ్చి మల్లన్న భక్తులపై దుర్బాషాలాడడన్న నేపంతో భక్తులు ఆందోళనకు దిగారు. క్యూలైన్ల వద్ద గత గురువారం రాత్రి విధులు నిర్వర్తింస్తున్న సిబ్బంది తాగిన మైకంలో వీరంగ చేసినట్లు క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది. భక్తుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని ఈఓ సూచనలు చేస్తున్నప్పటికి వాటిని ప్రక్కనబెట్టి, దేవదాయ దర్మదాయ చట్టంను ఉల్లఘించి భక్తులను ఇక్కట్లకు గురిచేయడం ఎంత వరకు సబబు అని దేవస్థానం అదికారులను ప్రశ్నించినట్లు తెలిసింది. గందరగోళం చేస్తున్న సిబ్బందిని భక్తులు తిరగబడి కొద్దిసేపు మందలించినట్లు విశ్వసనీయ సమాచారం. పవిత్రమైన మల్లన్న క్షేత్రంలోకి తాగి వచ్చి విధులు నిర్వర్తించడం ఎంత వరకు సరియైనదని ఆరోపణ చేస్తు దేవస్థానంలో విధులు నిర్వర్తిస్తున్న ఓ ద్వితీయశ్రేణి అధికారిని భక్తులు నిలదీశినట్లు తెలిసింది. ఇటువంటి వ్యక్తులను ఏ విధంగా విధులకు రానిస్తున్నారని మండిపడ్డారు. ఈక్రమంలోనే భక్తుల పట్ల అమర్యాద పూర్వకంగా వ్యవహరించిన సిబ్బందిని పట్టుకోని కొద్దిసేపు క్యూలైన్లలో ఆందోళన చేప్పట్టి జై శ్రీరాం జైశ్రీరాం అంటూ తిరిగి ఈఓ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తు దర్నాకు దిగారు భక్తులు. క్యూలైన్ల వద్ద చేసిన ఆందోళనను చరవాణిలో చిత్రకరించిన వీడియేలను భక్తులు స్థానికులకు పంపించారు. భక్తులు అందోళన చేస్తున్న సంఘటనను సమాచారం అందుకున్న పోలిసులు రంగప్రవేశం చేసి భక్తులకు సర్దిచేప్పడం జరిగింది. భక్తులకు, సిబ్బందికి మధ్యన ఘర్షణకు గల కారణాలు తెలియరావాల్సి ఉంది. ఈ విషయంపై దేవస్థానం ఉన్నాతాధికారి విచారణ జరిపి ఎటువంటి చర్యలు గైకోంటాడో వెచిచూడాల్సి ఉంది.

**ఈఓ పెద్దిరాజుకు పిర్యాదు:-** శ్రీశైలదేవస్థానంలో ఎజేన్సిల ద్వారా పనిచేసే సిబ్బందిపై తక్షణమై చర్యలు తీసుకోవాలని తెలంగాణా రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా నంద భువనగిరి పట్టణంకు చెందిన భంగి భరత్ విహెచ్‌పి సభ్యులు శుక్రవారంనాడు శ్రీశైలదేవస్థానం ఈఓ డి.పెద్దిరాజును కార్యలయంలో కలసి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసారు. సిబ్బంది భక్తులను దూషించడమే కాకుండా మహిళలపై దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. సిబ్బందిని తక్షణమే తోలగించాలని వారు ఈఓను కోరారు.

## కష్టపడిన కార్యకర్తలకు అన్యాయం జరిగితే సహించం

:- స్కూల్ కమిటీ ఎన్నికల్లో సత్తా చాటుదాం

:- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నవర రమాకాంత్‌రెడ్డి



**పెద్దకడుబూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త :** పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా ఉన్న పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల కోసం పనిచేస్తామని వారికి అన్యాయం జరిగితే సహించమని త్వరలో మండలంలో జరిగే స్కూల్ విద్యాకమిటీ చైర్మన్ ఎన్నికల్లో సత్తా చాటుదామని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రమాకాంత్‌రెడ్డి, మాజీ ఎంపిపి నరవ శశిరేఖలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో రమాకాంత్‌రెడ్డి నివాసం నందు వివిధ గ్రామాల టిడిపి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. అంతకుముందు ఉదయం ఎస్‌సి వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో ఎస్‌సి సోదరులు సంబరాలు చేసుకున్నారు. రమాకాంత్‌రెడ్డి చేత కేక్ కట్ చేయించి స్వీట్లు పంచారు. సుప్రీం తీర్పుతో మాదిగలకు న్యాయం జరిగిందన్నారు. అనంతరం జరిగిన టిడిపి ముఖ్య నాయకుల సమావేశానుద్దేశించి రమాకాంత్‌రెడ్డి, శశిరేఖలు మాట్లాడుతూ పాఠశాల అభివృద్దిలో విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వాములు చేసేందుకు స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని పాఠశాలలో చదివే పిల్లల తల్లిదండ్రులు ఈ ఎన్నికల్లో ఓటర్లుగా ఉంటారన్నారు. ప్రతి పాఠశాలలో చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎన్నుకోవడం జరుగుతుందని ఆయా పాఠశాలలో టిడిపి మద్దతుదారులను పోటీలో నిలబెట్టి వీలైనంత ఎక్కువ స్థానాలను కైవసం చేసుకోవాలన్నారు. కస్తూరిబా గాంధీ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ పాఠశాలలు, ప్రైమరీ ప్రాథమిక పాఠశాలల్లో జరిగే స్కూల్ కమిటీ ఎన్నికల్లో పాల్గొని సత్తా చాటాలన్నారు. పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకి న్యాయం జరిగేంతవరకు కృషి చేస్తామన్నారు. ఈ విషయంలో ఏ కార్యకర్తకైనా అన్యాయం జరిగితే తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల టిడిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి



**కర్నూలు మున్సిపల్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** నగరంలో ట్రాఫిక్ రద్దీ, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని నగర పాలక కమిషనరు రామలింగేశ్వర్ అన్నారు. శుక్రవారం నగర పాలక కౌన్సిల్ హాల్‌లో ట్రాఫిక్ సిఐ గౌతమ్‌రెడ్డి, నగర పాలక పట్టణ ప్రణాళిక ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి రోడ్డు సేఫ్టి సబ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. గత నెల 25న జిల్లాస్థాయి రోడ్డు సేఫ్టి కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై సమీక్షించారు. వాటి అమలుకు తీసుకోవాల్సిన చర్యలు కలిగే అటంకాలకు పరిష్కారాలపై చర్చించారు. అలాగే మెడికల్ కళాశాల వద్ద మలుపు విస్తరణ, మద్దూరు నగర్ నుండి సి క్యాంపు వరకు రోడ్డు అభివృద్ధి రూపకల్పన, చెక్‌పోస్టు నుండి నందికొట్కూరురోడ్డు నగర సరిహద్దు వరకు రోడ్డు విస్తరణకు మార్కింగ్, ఫుట్‌పాత్‌లపై తోపుడు బండ్ల తొలగింపు వారి కోసం జోన్ల ఏర్పాటు నిర్మాణాలు జరుగుతున్న చోట్ల ప్రమాదాలు జరగకుండా వాహనదారులు గుర్తించేలా బారియర్స్ ఏర్పాటు 9 బస్సు సెల్టర్ల నిర్మాణం, సిసి కెమెరాల ఏర్పాటు ప్రభుత్వ ఆసుపత్రి మరో ఫుట్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళిక తయారు అంశాలపైన చర్చించి వాటి అమలుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కమిషనరు పివి రామలింగేశ్వర్ సంబంధిత అధికారులకు అదేశించారు. ఈకార్యక్రమంలో ఎంఈలు షాకీర్, శేషసాయి, డిసిపి సంధ్య, ఏసీపీ మంజులత తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల దశాబ్దాల కల సాకారం..

:- ఎస్సీ వర్గీకరణకు సుప్రీం తీపి కబురు..

:- రిజర్వేషన్ ప్రక్రియలో మొదలైన నూతన శకం..

:- దళిత వర్గాల్లో హర్షాతిరేకాలు

:- దేశంలోని అన్ని రాష్ట్రాల్లో వర్గీకరణకు ఓకే..



**కోసిగి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** దశాబ్దాల పోరాటం ఫలించింది.. సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుతో మాదిగల రిజర్వేషన్ ప్రక్రియలో నూతన శకం మొదలైంది..కోటాలో సబ్ కోటా తప్పుకాదని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయ పడింది.. దీంతో ఎస్సీ వర్గీకరణకు ఎట్టికేలకు మార్గం సుగమమైంది.. ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించే అధికారం రాష్ట్రాలకు ఉందని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు దళిత జాతికి తీపి కబురు అందించింది.. ఈ మేరకు 7గురు సభ్యులతో కూడిన బెంచ్ తీర్పును వెలువరించడంతో దళిత వర్గాల్లోనే కాకుండా రాజకీయ వర్గాల్లోనూ సర్వత్రా హర్షాతీరేకాలు వ్యక్తమవుతున్నాయి..

**వర్గీకరణ రాజ్యాంగ ఉల్లంఘన కాదు:-** సుప్రీం కోర్టులో కేసు విచారణ సందర్భంగా ధర్మాసనం చేపట్టిన విచారణలో వివరాలు ఇలా..షెడ్యూల్డ్ కులాల్లో వర్గీకరణ చేపట్టవచ్చా..లేదా 2004 నాటి సుప్రీం తీర్పు సరైనదా.. అనే అంశాలను ముఖ్యంగా పరిశీలించితీర్పునిచ్చింది.. చారిత్రక ఆధారాల ప్రకారం అన్ని షెడ్యూల్డ్ కులాలు సజాతీయ తరగతికి చెందినవి కావని ధర్మాసనంలోని న్యాయమూర్తులు సీజెఐ జస్టీస్ డీవై చంద్రచూడ్, జస్టీస్ మిశ్రాలు అభిప్రాయ పడ్డారు.. ఎస్సీ కులాల వర్గీకరణ రాజ్యాంగంలోని 14,341(2) అధికరణల ఉల్లంఘన కిందికి రాబోదని పేర్కొన్నారు.. ఎస్సీల్లోని ఏదైన కులానికి ప్రత్యేక ప్రయోజనాలు, ప్రాధాన్యంకల్పిస్తే మాత్రమే 341(2)ను ఉల్లంఘించినట్లు అవుతుందని తెలిపారు.. వర్గీకరణ జరపకుండా రాష్ట్రాలను నియంత్రించేలా 15, 16వ అధికరణలు అడ్డుకోవడం లేదని చెప్పారు.. రిజర్వేషన్లపై మండల్ తీర్పును ప్రస్తావిస్తూ వర్గీకరణ కేవలం ఓబీసీ కులాలకుమాత్రమే పరిమితం కాదని పేర్కొన్నారు..

**న్యాయ సమీక్షకు లోబడే ఈ తీర్పు:-** షెడ్యూల్డు కులాల్లోని వివిధ ఉపకులాలు వేర్వేరు స్థాయిల్లో కొనసాగుతున్నందు వల్ల మరింత అర్థమయ్యే రీతిలో వర్గీకరించ వచ్చని ధర్మాసనం స్పష్టం చేసింది.. ఉపకులాల ప్రాతినిధ్యం, వెనుకబాటు తనం ప్రాతిపదికగా రాష్ట్రాలు వర్గీకరణ చేయవచ్చని, అయితే ఈ ప్రాతిపదికను రాష్ట్రాలు ఆధారాలతో నిరూపించాల్సి ఉంటుందని కోర్టు పేర్కొన్నది.. వెనుకబాటుతనానికి ప్రభుత్వఉద్యోగాలు సూచికగా ఉపయోగస్తున్నందున ప్రభుత్వ ఉద్యోగాల్లో ఆయా కులాల ప్రాతినిధ్యానికి సంబందించిన సమాచారాన్నిరాష్ట్రాలు సేకరించాలని తెలిపింది.. ఇష్టానుసారం, రాజకీయ ప్రయోజనాల ప్రకారం చేయడానికి వీలులేదని, ఇది న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది..

**ఎంఆర్‌పియస్ ఆందోళనలతో మొదలు:-** ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా మాల ఉపకులానికి మాత్రమే ఎక్కువ లబ్ది చేకూరుతుందని, మాదిగలు నష్టపోతున్నారంటూఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మందకృష్ణ మాదిగ ఆందోళన చేపట్టారు.. మందకృష్ణ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలుఉద్యమించారు.. 1994లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్‌పియస్)ని స్థాపించి ఉమ్మడి ప్రకాశం జిల్లా ఈదులమూడినుంచి వర్గీకరణ సాధనకు పోరాటాన్ని ప్రారంభించారు.. ఉమ్మడి ఏపిలోని అన్ని జిల్లాల్లో కమిటీలను ఏర్పాటు చేసి ఎక్కడికక్కడప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకుంటూ తీవ్రతను ప్రభుత్వానికి విన్నివించారు.. సుదీర్ఘ ఉద్యమం తర్వాత మందకృష్ణ మాదిగ పోరాటానికి టీడీపీ అధినేత, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మద్దతుగా నిలిచారు.. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని 1997లో చంద్రబాబు మాదిగలకు హామీ ఇచ్చారు.. దీనిపై మాల సామాజిక వర్గం నిరసనలు చేపట్టింది.. అయినప్పటికీ ఇచ్చిన హామీ ప్రకారం చంద్రబాబు 2000 సంవత్సరంలో ఎస్సీ రిజర్వేషన్లలో వర్గీకరణను అమలు చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసారు..ఎస్సీలకు రాజ్యాంగబద్ధంగా 15 శాతం రిజర్వేషన్ అమలవుతోంది.. ఆ కోటాలో మాలలే ఎక్కువగా లబ్ది పొందుతున్నారనే చర్చ1970లోనే మొదలైంది.. జనాభా పరంగా మాలల కన్నా మాదిగల సంఖ్య ఎక్కువైనా, విద్యా, ఉద్యోగావకాశాల్లో మాదిగలుచాలా తక్కువ స్థాయిలో ఉన్నారనేది వర్గీకరణ ఉద్యమానికి మూలం.. అన్యాయంపై మాదిగలు పోరుబాట పట్టడంతో 1995లోఅప్పటి ప్రభుత్వం జస్టీస్ రామ చంద్రరాజు కమీషన్‌ను నియమించింది.. మాదిగల వాదన నిజమేనని సమర్థిస్తూ ఆ కమిషన్ 1996లోనివేధికను సమర్పించగా, 1997 జూన్‌లో ఆనాటి తెలుగుదేశం(ఎన్డీఏ భాగస్వామ్యం) ప్రభుత్వం 15 శాతం ఎస్సీ కోటాను ఏ, బి, సీ, డిలుగా విభజిస్తూ జీవోను విడుదల చేసింది.. 'ఏ' గ్రూప్‌లో రెల్లి, దాని అనుబంధ కులాలు సహ మొత్తం 12 కులాలను కలుపుతూ వారికి ఒక శాతం కోటాను ఇచ్చారు..'బీ' గ్రూప్‌లో మాదిగ, దాని ఉపకులాలు మొత్తం 18 కులాలను చేరుస్తూ వారికి 7 శాతం కోటాను కేటాయించారు..'సీ' గ్రూప్‌లో మాల, దాని ఉపకులాలు మొత్తం 25 కులాలను చేరుస్తూ వారికి 6 శాతం కోటా ఇచ్చారు..'డీ' గ్రూప్‌ల ఆదిఆంధ్రులతో మొత్తం 4 కులాలను చేర్చి 1 శాతం కోటా నిర్ణయించారు..ఇందులో ఏ, బీ గ్రూపుల కులాలు తక్కువ లబ్ది పొందాయని, సీ, డీ గ్రూపుల కులాలు జనాభా శాతానికి మించి లబ్ది పొదాయని గుర్తించారు..ఈ మేరకు 2000 సంవత్సరంలో ఏపీ ఉమ్మడి ప్రభుత్వం ఎస్సీలను వర్గీకరిస్తూ రిజర్వేషన్ల హేతుబద్దీకరణ అనే చట్టం చేసింది.. అవిభాజిత ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఈ చట్టాన్ని ఏకగ్రీవంగా ఆమోదించగా, అప్పటి రాష్ట్రపతికేఆర్.నారాయణన్ ఆమోదంతో అమల్లోకి వచ్చింది.. ఎస్సీలను ఏ, బీ, సీ, డీ గ్రూపులుగా వర్గీకరిస్తూ, వెనుకబాటుతనం, జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కోటాను అమలు చేసారు..ఇక 2004 నవంబర్‌లో సుప్రీం కోర్టు దీన్ని కొట్టివేయడంతోఈ చట్టానికి మరోసారి చుక్కెదురైంది.. ఎస్సీ కులాల జాబితాలో జోక్యం, పునర్ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు లేదనితేల్చి చెప్పింది.. నాటి నుంచి ఈ పంచాయతీ పెండింగ్‌లోనే ఉన్నది.. తాజాగా సుప్రీం కోర్టుకు చెందిన 7గురు సభ్యుల ధర్మాసనం ఎస్సీ రిజర్వేషన్‌ను వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని తేల్చి చెప్పడంతో దళిత వర్గాల్లో సర్వత్రాహర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి..

**దశాబ్దాల పోరాటం:-** ఎస్సీ వర్గీకరణ అమలుకు దళిత వర్గాలు ఎంఆర్‌పియస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో దశాబ్దాలుగా అలుపెరుగనిపోరాటాలు చేస్తునే ఉన్నాయి..ఎన్నికలప్పుడు జాతీయ పార్టీలు వర్గీకరణకు హామీ ఇవ్వడం, అధికారంలోకి వచ్చాకా అటకెక్కించడంపరిపాటిగా మారింది..కాగా 2004లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం రాజ్యాంగ సవరణ కోరుతూ అసెంబ్లీలో తీర్మాణం చేయగా, దానికి ప్రతిస్పందనగా సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఉషా మెహ్రా కమీషన్‌ను ఏర్పాటు చేసింది..2008 మేలోఅప్పటి మంత్రి మీరాకుమార్‌కు కమీషన్ నివేధికను సమర్పించింది.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 341నని సవరించాలని, ఆ ఆర్టికల్‌లో3వ క్లాజ్‌ను చేర్చడం ద్వారా, రాష్ట్ర అసెంబ్లీలు ఏకగ్రీవ తీర్మాణం చేసిన పక్షంలో కులాల వర్గీకరణను పార్లమెంట్‌ను ఆమోదించవచ్చునికమీషన్ సిఫార్సు చేసింది..కానీ అప్పట్లో కేంద్రంలోని కాంగ్రెస్ దానిని పట్టించుకోలేదు.. 2014 ఎన్నికలప్పుడు తాము అధికారంలోకివస్తే 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రకటించిన మోడీ అండ్ బీజేపీ నేతలు అప్పటి వరకు పట్టించుకోలేదు..కాగా గతేడాది నవంబరులో హైదరాబాద్ వేదికగా మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించిన విశ్వరూప సభ వేదికగా ఎస్సీ వర్గీకరణపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని ప్రధాని మోడీనే వాగ్దానం చేసారు. ఈ తరువాత వర్గీకరణ అంశంపైమళ్లీ కమిటి వేస్తామని ప్రకటించారు.. దీంతో రెండు నెలల అనంతరం ఎస్సీ వర్గీకరణకు 7గురు సభ్యులతో వేసిన కమిటీద్వారా ఎస్సీ వర్గీకరణ సబబేనని సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది..

## సైబర్ నేరాలపై జిల్లా ప్రజలకు అవగాహన

- జిల్లా ఎస్పీ జి బిందు మాదవ్

**కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** సామాజిక మాధ్యమాలైన టెలిగ్రామ్ మరియు వాట్సాప్ వంటి వాటి ద్వారా వచ్చే వివిధ లింక్స్ నమ్మి వాటిలో డబ్బులు ఇన్వెస్టు చేస్తున్నారా! అయితే మీరు సైబర్ నేరగాళ్ళ వలలో పడే అవకాశం ఉంది జాగ్రత వహించండి అంటూ కర్నూలు జిల్లా ఎస్పీ జి బిందుమాదవ్ జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు పలు రకాల ఫేక్ ఇన్వెస్టుమెంట్ లింక్స్ ద్వారా మోసాలకు పాల్పడుతున్నారు. ఇటువంటి లింక్స్ నందు వివిధ లెవెల్స్‌ను ఉంచుతారు. ఈ లెవెల్‌లు యూ ట్యూబ్, వీడియో ను లైక్ చేయడం, షేర్ చేయడం వంటివి కావచ్చో లేక ఒక సినిమాకు రివ్యూ ఇవ్వడం కావచ్చు లేక ఫ్లయిట్ టిక్కెట్స్‌కు సంబంధించినవి కావచ్చు. ఈలింక్ నందు మొదట మీరు వంద రూపాయలు ఇన్వెస్టు చేస్తే మీకు రూ.120లు వస్తుంది. మీకు డబ్బులు వస్తున్నాయని మీరు భ్రమింపచేసి మీకు ఇంకా ఎక్కువ డబ్బుల ఇన్వెస్టుచేసేలా చేస్తారు. మీరు పెట్టిన డబ్బు వందల్లో ఉన్నప్పుడు మీకు రిటర్న్లు వస్తాయి. మీకు ఇంకా ఎక్కువ డబ్బు అర్జించడం కోసం ఈ లింకు నందు వివిద లెవెల్స్‌ను కంప్లీట్ చేసిన తరువాతనే వస్తాయి అన్న షరతు, మీరు ఆ లింకు నందు ఇన్వెస్టు చేసిన తరువాతే మీకు తెలుస్తుంది. ఇలా మీరు లెవెల్ 1 కంప్లిట్ చేసిన తరువాత లెవెల్ 2 ఓపెన్ అవుతుంది. ఈ లెవెల్ 2లో ముందుకు వెళ్లాలంటే మీరు మరికొంత అమౌంట్ ఇన్వెస్టు చేయాలని చెబుతోంది. మీరు ఆ విషయాన్ని నమ్మి మీరు మళ్లీ డబ్బును ఇన్వెస్టు చేస్తారు. మీరు మీయొక్క డబ్బును విత్‌డ్రా కోసం పెట్టగా మీరు ఆ లెవెల్‌ను పూర్తిచేస్తే తప్ప మీకు మీ డబ్బు రాదు అని లింకులో వివరణ ఉంటుంది. ఇలా పలు లెవెల్స్ నందు డబ్బు ఇన్వెస్టు చేసి ఆ లెవెల్ నందు కల టాస్క్‌లను పూర్తిచేసిన కూడ మీ డబ్బులు విత్‌డ్రా చేసుకోవడానికి రావు. ఈవిధంగా సైబర్ నేరగాళ్లు వివిధ రకాల ఇన్వెస్టుమెంట్ లింకు పేరిట మోసాలకు పాల్పడుతున్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఇటువంటి ఇన్వెస్టుమెంటు లింకులను నమ్మకండి, ఆ యాప్స్ నందు డబ్బులు ఇన్వెస్టు చేయకండి

## మెనూ ప్రకారం విద్యార్థులకు మద్యాహ్న భోజనం అందచేయాలి

:- సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ



**ఆదోని రూరల్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** మెనూ ప్రకారం విద్యార్థులకు మద్యాహ్న భోజనం అందచేయాలని సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ అన్నారు. మండల పరిధిలోని గణేకల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మద్యాహ్న భోజనం వివిధ కారణాలతో అందడం లేదని శుక్రవారం పలు పత్రికల్లో ప్రచురితం కావడంతో స్పందించిన సబ్ కలెక్టర్ గణేకల్ గ్రామాన్ని సందర్శించి సంబంధిత అధికారులతో సమీక్షించి వాటి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం మద్యాహ్న భోజనాన్ని సక్రమంగా అందచేసేలా చర్యలు తీసుకోవాలని నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మిడ్‌డే మీల్స్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అందచేస్తున్న మద్యాహ్న భోజనాన్ని సబ్ కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు మద్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండ విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని ఆయన స్వయంగా రుచి చూసి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ప్రధానోపాధ్యాయునికి ఆదేశించారు. అలాగే తరగతి గదులకు వెళ్లి ఉపాధ్యాయుల భోదన తీరును పరిశీలించారు. విద్యార్థులతో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరంలో భాగంగా మీకు పుస్తకాలు, బ్యాగ్స్, షూస్, సాక్స్, యూనిఫాం అందచేశారా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల యొక్క చదువుల నైపుణ్యాన్ని పరిశీలించి చదువు ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు.

పౌరసరఫరాల వాహనం తనిఖీ :- రేషన్ కార్డుదారుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండ నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ ఆదేశించారు. శుక్రవారం మండలంలోని గణేకల్ గ్రామంలో ఎండియు వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ కోసం వచ్చిన రేషన్‌కార్డుదారులతో స్వయంగా మాట్లాడారు. రేషన్ సక్రమంగా ఇస్తున్నారా..లేదా..ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే ఎక్కువగా తీసుకుంటున్నారా..అనే విషయాలపై అక్కడ వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. వాహనంలో ఉన్న స్టాక్‌ను మిషన్‌లో ఉన్న స్టాక్ నిల్వను తనిఖీ చేశారు. ఎండియు ఆపరేటర్‌తో మాట్లాడుతూ ఖచ్చితమైన సమయపాలన పాటించాలని, కార్డుదారుల ఇంటి దగ్గరికే పంపిణీ చేయాలని ఆదేశించారు. రేషన్ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ నాగేశ్వరరావు, ఇంచార్జ్ తహశీల్దార్ రుద్రగౌడ్, ఎంపిడిఓ విజయశేఖర్‌రావు, డిప్యూటీ డిఈఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కోసిగి సిఐగా మంజునాథ్ పదవీ బాధ్యతలు..



**కోసిగి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** కోసిగి పోలీసు సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బి.ఎ.మంజునాథ్‌ను జిల్లా ఎస్పీ నియమించడంతో శుక్రవారం ఆయన పదవీబాధ్యతలను స్వీకరించారు.. ఇక్కడ సిఐగా విధులు నిర్వర్తించిన ప్రసాద్ కర్నూలు ఎస్పీ కార్యాలయానికి బదిలీ కావడంతో ఆదోనిలో ట్రాఫిక్ సిఐగా విధులు నిర్వర్తిస్తున్న బి.ఎ.మంజునాథ్ బదిలీపై కోసిగికి రావడం జరిగింది..ఈ మేరకు మంజునాథ్ స్థానిక పోలీసు సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించగా, సిబ్బంది ఆయనకు సాదరంగా గౌరవ వందనంతో ఆహ్వానం పలికారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోసిగి పోలీసు సర్కిల్ పరిధిలోని కోసిగి, కౌతాళం, పెద్దకడబూరు స్టేషన్‌ల పరిధిలో శాంతి, భద్రతలకు ఏలాంటి విఘాతం కలుగకుండ శక్తి వంచన లేకుండా ప్రజలకు న్యాయం అందించేలా కృషి చేస్తానన్నారు. నేరం చేసిన వారు ఎంతటి వారైనా సరే సహించేది లేదన్నారు. ఇందుకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమన్నారు.

## వైభవంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు02, ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానంలో శనివారంనాడు సాయంకాలం పౌర్ణమి ఘడియలు రావడంతో దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. కాగా లక్షకుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది. ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ, పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## రాష్టంలో శాంతిభద్రతల పరిస్థితి దారుణంగా క్షీణించాయి : మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**పత్తికొండ, ఆగస్టు 2, ప్రభాతవార్త :** రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి దారుణంగా క్షీణించాయని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. పట్టణంలోని ఆమె నివాసంలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఆడపిల్లలకు రక్షణ లేకుండ పోయిందన్నారు. మూడు హత్యలు..ఆరు అత్యాచారాలు..అన్నట్లు పరిస్థితి తయారైందని ధ్వజమెత్తారు. ఇంత జరుగుతున్నా సిఎం చంద్రబాబు కానీ, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ కానీ, హోంమంత్రి అనిత కానీ ఎవ్వరు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వరుసగా చిన్నారులు, మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని ఆడపిల్లలు ఇంట్లో నుంచి బయటకు రావాలంటేనే హడలిపోయే పరిస్థితి నెలకొందన్నారు. నంద్యాల జిల్లా ముచ్చుమర్రిలో 25రోజులు గడిచినా చిన్నారి మృతదేహాన్ని కనిపెట్టలేక గాలింపు చర్యలను నిలిపివేయడం ప్రభుత్వ చేతకానితనం స్పష్టమవుతుందన్నారు. చంద్రబాబు, పవన్‌లకు అంబానీ ఇంట పెళ్లికి వెళ్లేందుకు తీరిక ఉంది కానీ ముచ్చుమర్రి గ్రామానికి వెళ్లి ఆ చిన్నారి తల్లిదండ్రులను పరామర్శించడానికి వారికి సమయమే లేదా..?అని ప్రశ్నించారు. కనీసం హోంమంత్రి కూడా స్పందించలేదని దీంతో సామాన్య ప్రజల పట్ల ప్రభుత్వ వైఖరి ఎలా ఉందనేది స్పష్టమవుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి నారాయణదాసు, క్రిష్ణగిరి మండల కన్వినర్ ఆర్‌బి వెంకటరాముడు, పత్తికొండ మండల ఎంపిటిసి సభ్యులు నాగార్జున, సర్పంచ్‌లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లాలోని వృద్దునికి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ



**వెల్దుర్తి, ఆగస్టు, 2 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం మదార్‌పురం గ్రామ సచివాలయం పంచాయతీ కార్యదర్శి గ్రేడ్6 ఆఫీసర్ కె.చంద్రశేఖర్, మండల తెదేపా రైతు సంఘం నాయకులు గుంటుపల్లి ఈదుల వెంకటరాముడులు అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం లత్వారం గ్రామంలో 94 సంవత్సరాల వృద్దునికి శుక్రవారం ఫింఛన్ అందించారు. వెల్దుర్తి మండలం నుంచి అనంతపురం జిల్లాలో ఉన్న ఆ గ్రామానికి దాదాపు 240 కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఆ వృద్దునికి ఫించన్ అందించడం జరిగింది .దీంతో ఆ అధికారిని ఇందుకు సహాకరించిన మండల తెదేపా నాయకులు గుంటుపల్లి ఈదుల వెంకటరాముడును పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు ఫోన్ చేసి అభినందించారు. గ్రామ నాయకులు సైతం వారిని అభినందించారు. గుంటుపల్లి గ్రామానికి చెందిన వృద్దుడు ఇటీవల అనంతపురం జిల్లాలో ఉంటున్నట్లు తెలిసింది.